

అనుదినం.. జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
08 పేజీలు | సోమవారం 04 డిసెంబర్ 2023 | www.navatelangana.com

బాన్సువాడలో వార్ వన్‌సైడ్

- గెలుపొందిన పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- అభివృద్ధి గెలిచింది.. మార్పు ఓడింది
- నియోజకవర్గంలో సంబరాలు

8లో...



ప్రశాంతంగా కౌంటింగ్

- ఆద్యంతం పర్యవేక్షించిన కలెక్టర్లు
- గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేత
- సాఫీగా సాగిన ఓట్ల లెక్కింపు

3లో...



నిజామాబాద్ రూరల్



భూపతిరెడ్డి (కాంగ్రెస్) 78,378
గోవర్ధన్ (బీఆర్ఎస్) 56,415
దినేశ్ కులచారి (బీజేపీ) 49,723
విజేత : కాంగ్రెస్, మెజార్టీ-21,963

బోధన్ నియోజకరవ్గం



సుదర్శన్‌రెడ్డి (కాంగ్రెస్) 66,963
షకిల్‌ఆమేర్(బీఆర్ఎస్) 63,901
వడ్డి మోహన్‌రెడ్డి(బీజేపీ) 33,555
విజేత : కాంగ్రెస్, మెజార్టీ 3062

బాల్కొండ నియోజకవర్గం



ప్రశాంత్‌రెడ్డి(బీఆర్ఎస్) 70,417
సునీల్‌కుమార్(కాంగ్రెస్) 65,884
అన్నపూర్ణ (బీజేపీ) 30,250
విజేత : బీఆర్ఎస్ మెజార్టీ: 4553

ఆర్మూర్ నియోజకవర్గం



పైడి రాకేశ్‌రెడ్డి(బీజేపీ) 72,658
వినయ్‌రెడ్డి (కాంగ్రెస్) 42,989
జీవన్‌రెడ్డి (బీఆర్ఎస్) 39,395
విజేత : బీజేపీ మెజార్టీ : 29,669

నిజామాబాద్ అర్బన్



ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త (బీజేపీ) 75,240
షబ్బీర్‌అలీ (కాంగ్రెస్) 59,853
గణేశ్‌గుప్త (బీఆర్ఎస్) 44,829
విజేత : బీజేపీ మెజార్టీ 15,387

బీఆర్ఎస్ కోటకు బీటలు

- వినూత్న తీర్పు ఇచ్చిన ఓటర్లు
- నాలుగుస్థానాలు 'హస్త'గతం
- మూడుచోట్ల వికసించిన బీజేపీ
- రెండు స్థానాలకే బీఆర్ఎస్ పరిమితం
- బాల్కొండ, జుక్కల్, కామారెడ్డిలో హోరాహోరీ

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్

బీఆర్ఎస్ కంచుకోటకు బీటలు వారింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గత రెండు ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ చేసిన బీఆర్ఎస్ పార్టీ.. ఈసారి చతికిల పడింది. ఉమ్మడి జిల్లా ప్రజలు ఈ సారి ఒక్క పార్టీకే పట్టం కట్టకుండా అన్ని పార్టీల అభ్యర్థులను ఆదరించారు. 9 నియోజకవర్గాలకు గాను నాలుగు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ గెలవగా, మూడు స్థానాల్లో బీజేపీ, రెండు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు. ఓట్ల లెక్కింపు ఉత్కంఠ నడుమ సాగింది. బాల్కొండ, జుక్కల్, కామారెడ్డిలో హోరాహోరీగా పోటీ నడిచింది. స్వల్ప మేజార్టీతో గెలుపొందడం గమనార్హం.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజలు ఈసారి మిశ్రమ ఫలితాన్ని ఇచ్చారు. 9 నియోజకవర్గాలకు గాను 4 స్థానాలైన బోధన్‌లో సుదర్శన్‌రెడ్డి, నిజామాబాద్ రూరల్‌లో భూపతిరెడ్డి, ఎల్లారెడ్డిలో మదన్‌మోమన్‌రావు, జుక్కల్‌లో లక్ష్మికాంతారావు గెలుపొందారు. నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్, కామారెడ్డిలో బీజేపీ అభ్యర్థులు గెలుపొందగా, బాన్సువాడ, బాల్కొండలో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు.

2లో...



బోధన్ నియోజకవర్గం రెంజల్‌లో సంబురాలు చేపట్టిన కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డి నియోజకవర్గం



మదన్‌మోహన్‌రావు (కాంగ్రెస్) 86,989
సురేందర్ (బీఆర్ఎస్) 62,988
సుభాశ్‌రెడ్డి (బీజేపీ) 27,000
విజేత : కాంగ్రెస్, మెజార్టీ 24,001

జుక్కల్ నియోజకవర్గం



తోట లక్ష్మికాంతారావు (కాంగ్రెస్) 64,489
షిండే (బీఆర్ఎస్) 63,237
అరుణతారా(బీజేపీ)28,437
విజేత : కాంగ్రెస్, మెజార్టీ : 1152

బాన్సువాడ నియోజకవర్గం



పోచారం శ్రీనివాస్‌రెడ్డి (బీఆర్ఎస్) 76,278
రవీందర్‌రెడ్డి (కాంగ్రెస్) 52,814
వై లక్ష్మినారాయణ(బీజేపీ) 23,685
విజేత : బీఆర్ఎస్, మెజార్టీ : 23,464

కామారెడ్డి నియోజకవర్గం



వెంకటరమణారెడ్డి (బీజేపీ)66,652
కేసీఆర్ (బీఆర్ఎస్) 59,911
రేవంత్‌రెడ్డి(కాంగ్రెస్) 54,916
విజేత : బీజేపీ, మెజార్టీ : 6741



చరిత్ర సృష్టించిన పోచారం

- 'స్పీకర్ ఓటమి' ఆనవాయితీని తిరగరాసిన శ్రీనివాస్‌రెడ్డి
- ప్రజలతో కలిసి వారి అభివృద్ధికి కృషి చేస్తే గెలుపు తథ్యం : పోచారం

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్



పోచారం శ్రీనివాస్‌రెడ్డి చరిత్రను తిరగరాశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి సైతం స్పీకర్‌గా పని చేసిన వారు తరువాతి ఎన్నికల్లో ఓడిపోవడం ఆనవాయితీగా వస్తుంది. దాన్ని బద్దలు కొడుతూ భారీ మెజార్టీతో గెలుపొందారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1956 నుంచి 2014 వరకు మొత్తం 18 మంది స్పీకర్‌లుగా బాధ్యతలు నిర్వర్తించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మదుసూదనాచారీ సైతం స్పీకర్‌గా విధులు నిర్వర్తించారు. స్పీకర్‌గా పనిచేసిన వారందరూ తరువాతి ఎన్నికల్లో ఓడిపోయారు. అయితే ఈ ఆనవాయితీకి చెల్లుచీటి ఇస్తూ.. పోచారం శ్రీనివాస్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. 76278 ఓట్లు పొందని పోచారం.. 23464 మేజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి ఏనుగు రవీందర్‌రెడ్డి మీద గెలుపొందారు.

వార్త మెయిన్ పేజీలో...



2లో...

కోరుట్లలో అరవింద్ ఓటమి

- ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు చర్చనీయాంశం
- బీఆర్ఎస్ అభ్యర్థి చేతిలో ఓటమి

ఉద్దండులకు ఓటమి

- కామారెడ్డిలో కేసీఆర్, రేవంత్‌రెడ్డిని కాదని.. రమణారెడ్డికి పట్టం

నవతెలంగాణ-కామారెడ్డి



ఇద్దరు ఉద్దండులు పోటీ చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టిని కామారెడ్డి నియోజకవర్గం ఆకర్షించింది. అయితే ఇప్పుడు మరింత సంచలనంగా మారింది. కేసీఆర్, రేవంత్‌రెడ్డిని కాదని లోకల్ అభ్యర్థిగా వెంకటరమణారెడ్డికే కామారెడ్డి ప్రజలు పట్టం కట్టారు. దీంతో ఆయన చరిత్ర సృష్టించినట్టు అయింది. సీఎంతో పాటు సీఎం కాబోయే అభ్యర్థిని ఓడించావంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. బీజేపీ అభ్యర్థి వెంకటరమణారెడ్డికి 66,652 ఓట్లు రాగా, కేసీఆర్‌కు 59,911, రేవంత్‌రెడ్డికి 54,916 ఓట్లు వచ్చాయి. 6741 ఓట్ల మేజార్టీతో వెంకటరమణారెడ్డి గెలుపొందారు.

వార్త మెయిన్ పేజీలో...

నవతెలంగాణ

బీఆర్ఎస్ కోటకు బీటలు

విలక్షణ తీర్పు ఇచ్చిన ప్రజలు

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్

ఆర్మూర్‌లో మొదటి నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య హోరాహోరి పోటి ఉంటుందని భావించగా.. అనూహ్యంగా బీజేపీ అభ్యర్థి పైడి రాకేశ్‌రెడ్డి గెలుపొందారు. కౌంటింగ్ తొలి రౌండ్ నుంచి అధిక్యం కనబరిచారు. మొత్తం 16 రౌండ్‌లలో 14వ రౌండ్ మినహా.. అన్ని రౌండ్‌లలో లీడ్‌తో దూసుకెళ్లారు.

వివాద రహితుడుగా పేరుపొందిన ధన్‌పాల్ సూర్యనారాయణ నిజామాబాద్ అర్బన్ నుంచి గెలుపొందారు. గత ఎన్నికల్లోనే టికెట్ ఖరారు అయితే గెలుస్తాడని అంతా భావించినా.. ఆ పార్టీ టికెట్ నిరాకరించినా.. బీజేపీతోనే కొనసాగారు. గణేశ్, నవరాత్రి పండుగలకు చందాలు రాయడంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో ఉంటాడని పేరుగాంచారు. మొత్తం 21 రౌండ్‌లకు గాను కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీకి, ధన్‌పాల్‌కు మధ్య హోరాహోరీగా పోటి సాగింది. ఆధిక్యం మారుతూ వచ్చింది. 13 రౌండ్‌లలో ధన్‌పాల్, 8 రౌండ్‌లలో షబ్బీర్ అధిక్యం కనబరచడంతో గెలుపు ధన్‌పాల్ వశమైంది. మైనార్టీ ఏరియాల్లో సైతం ధన్‌పాల్‌కు ఓట్లు పడటం గమనార్హం.

నిజామాబాద్ రూరల్‌లో రేకులపల్లి భూపతిరెడ్డి సత్తా చాటారు. టికెట్ కేటాయింపు సమయంలో దోబుచులాట చోటుచేసుకున్నా.. అంతిమంగా టికెట్ సాధించిన ఆయన.. 21వ రౌండ్‌లకు గాను 8వ రౌండ్ మినహా.. ప్రతి రౌండ్‌లోనూ అధిక్యం కనబరిచారు. బాజిరెడ్డి వరుస గెలుపులకు బ్రేక్ వేశారు. రూరల్‌లో చివరి క్షణంలో మండవ చేరిక తదితర అంశాలు కలిసి వచ్చాయి. మాస్‌లీడర్‌గా పేరుగాంచిన బాజిరెడ్డికి ఓటమి పాలు అయ్యారు. అయితే బీజేపీ అభ్యర్థి దినేశ్‌కులాచారి సైతం బాజిరెడ్డికి పోటీగా ఓట్లు సాధించారు.

బాల్కొండలో ఉత్కంఠ నడుమ వేముల గెలుపు

బాల్కొండలో ముందు నుంచి భావించినట్టుగానే వేముల ప్రశాంత్‌రెడ్డికి, ముత్యాల సునీల్‌కుమార్‌రెడ్డికి మధ్య హోరాహోరీగా పోరు సాగింది. మొత్తం 18 రౌండ్‌లకు గాను ఇద్దరి మధ్య పోరు సాగింది. రౌండ్ రౌండ్‌కు లీడ్ మారుతూ వచ్చింది. చివరకు వేముల ప్రశాంత్‌రెడ్డి 4838 ఓట్ల అధిక్యంతో గెలుపొందారు. బీజేపీ అభ్యర్థి అన్నపూర్ణ మూడో స్థానానికి పరిమితమైయ్యారు.



బోధన్.. సుదర్శన్‌రెడ్డిదే..

ముందునుంచి భావించినట్టుగానే ఈసారి బోధన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి విజయఢంకా మోగించారు. తొలి రౌండ్ నుంచీ ఆధిక్యం కనబరిచారు. ఇవే తనకు చివరి ఎన్నికలను, మరోసారి బరిలో ఉండబోనని ప్రచారం చేస్తూ వచ్చారు. షకీల్ ఆమేర్ లోకల్‌గా ఎక్కువ ఉండబోరని, దుబాయ్‌లోనే ఎక్కువగా గడుపుతూ ఉంటారని సుదర్శన్‌రెడ్డి ప్రధానంగా ప్రచారాస్త్రంగా మార్చుకున్నారు. పదేండ్లుగా బోధన్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని చెబుతూ వచ్చారు. 18 రౌండ్‌లకు గాను 11 రౌండ్‌లలో అధిక్యం ప్రదర్శించారు.

బాన్సువాడలో వన్‌మ్యాన్ షో

బాన్సువాడలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి విజయఢంకా మోగించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను నమ్ముకున్న ఆయనకు ప్రజలు మరోసారి పట్టం కట్టారు. మొత్తం 19 రౌండ్‌లకు గాను ప్రతి రౌండ్‌లో స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శిస్తూ వచ్చారు. 'స్పీకర్'గా పనిచేసిన వారు తరువాతి ఎన్నికల్లో ఓడుతారనే చరిత్రను తిరగరాస్తూ.. గెలుపుబావుట ఎగురవేశారు. 'స్పీకర్లు ఓడిపోతారు అనేది కేవలం అపోహ మాత్రమే. ప్రజలతో కలిసి పనిచేస్తే విజయం సాదించవచ్చు. ప్రజలతో నిత్యం కలిసి ఉన్నాను కాబట్టే ప్రజలే చరిత్ర తిరగ రాస్తూ నన్ను గెలిపించార'ని పోచారం పేర్కొన్నారు.

కామారెడ్డిలో ఉద్దండులు ఓటమిపాలు

కామారెడ్డిలో ఉద్దండులు ఓటమిపాలు అయ్యారు. కేసీఆర్, రేవంత్‌రెడ్డిపై బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకటరమణారెడ్డి గెలుపొందారు. అయితే తొలి రౌండ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి ఆధిక్యం కనబరుస్తూ వచ్చారు. కేసీఆర్ రెండు, మూడు స్థానాలకు పరిమితమవుతూ వచ్చారు. అయితే చివరల్లో కామారెడ్డి పట్టణ కేంద్రంలో ఓట్లు గంపగుత్తగా బీజేపీ అభ్యర్థికే ఎక్కువ మొత్తంలో పడటంతో చివరకు 6741 ఓట్ల మేజార్టీతో గెలుపొందారు. సీఎంతో పాటు సీఎం అభ్యర్థిని ఓడగొట్టారంటూ సోషల్‌మీడియాలో ప్రశంసలు పొందుతున్నారు.

జుక్కల్‌లో స్వల్ప మేజార్టీతో గట్టెక్కిన కాంగ్రెస్

జుక్కల్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు మధ్య హోరాహోరీగా సాగింది. తొలి రౌండ్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి హన్మంత్‌షిండే సగటు మూడు వేల ఆధిక్యం కనబరుస్తూ వచ్చాయి. అయితే చివరి రౌండ్‌లలో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మికాంతారావుకు ఓట్లు పెరగడంతో లెక్కింపు సమయంలో ఉత్కంఠగా మారింది. చివరకు 1152 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో లక్ష్మికాంతారావు గెలుపొందారు.

ఎల్లారెడ్డి.. కాంగ్రెస్‌కు కంచుకోట

ఎల్లారెడ్డి గడ్డ కాంగ్రెస్‌కు కంచుకోటగా మారింది. గత ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ నుంచి బరిలో దిగిన జాజాల సురేందర్‌ను అక్కడి ప్రజలు గెలిపించారు. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచిన మదన్‌మోహన్‌రావుకు స్పష్టమైన మేజార్టీతో గెలిపించారు. కాంగ్రెస్ టికెట్ రాకపోవడంతో వడ్డెపల్లి సుభాశ్‌రెడ్డి బీజేపీలో చేరడంతో కాంగ్రెస్ ఓట్లు చీల్చుతారని అంతా భావించినా.. ఓటర్లు మాత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్‌మోమన్‌రావుకే పట్టం కట్టారు. మదన్ సేవా కార్యక్రమాలతో పాటు కాంగ్రెస్ ఓటు బ్యాంకు కలిసివచ్చింది. అనేక సర్వేల తర్వాత మదన్‌మోహన్‌రావుకు కాంగ్రెస్ టికెట్ కేటాయించినట్టు గతంలో ఆయన తెలిపారు.

కోరుట్లలో అరవింద్ ఓటమి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కోరుట్ల నియోజకవర్గం నుండి బరిలో నిలవగా.. బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ చేతిలో ఓడిపోయారు. అరవింద్ ఎక్కడ పోటిచేసినా అక్కడికి వచ్చి ఓడిస్తామని ఎమ్మెల్సీ కవిత ప్రకటించిన విషయం విధితమే. అరవింద్ ఓటమి నేపథ్యంలో కవిత వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది. తన అమ్మమ్మగారి ఊరిలో అరవింద్ ఏరికోరి ఎంచుకొని బరిలో దిగారు. కాపుల ఓట్లు కలిసి వస్తాయని భావించారు. అయితే బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ చేతిలో 10,305 ఓట్ల తేడాతో ఓటమిపాలైయ్యారు.













కౌంటింగ్‌కు భారీ భద్రత


పహారా కాస్తున్న పోలీసులు

నవతెలంగాణ-బాల్కొండ

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల సందర్భంగా ఆదివారం బాల్కొండ మండల పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రత ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీలు, టపాకాయలు, డీజే, సంబరాలపై నిషేధం విధించారు. మండల కేంద్రంలో పోలీస్ శాఖ, సాయుధ బలగాలతో భారీ భద్రత కల్పించారు.

కాంగ్రెస్ నాయకుల్లో జోష్


నినాదాలు చేస్తున్న యువకులు

నవతెలంగాణ-సిరికొండ

ప్రజల మనిషి రూరల్ భూపతి రెడ్డిని గెలిపించినందుకు కాంగ్రెస్ పార్టీ లీడర్లు కార్యకర్తలు, నాయకులు, ప్రజలు డిజె సౌండ్‌లతో స్వాగతం పలికారు. ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించడంతో యువకులు నృత్యాలు చేశారు. దశాబ్ద కాలంలో కేసీఆర్ చేసిన పాలనను విసిగిపోయి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలరని అన్నారు. నియంత పాలనకు ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. కార్యక్రమంలోమహేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు బాకారం రవి, భూషణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేగాం సంజీవ్, వంచ భాస్కర్ రెడ్డి, దేగం సురేష్, మహేష్ రెడ్డి, సాకలి రాజ గంగారం, సలాం, తెనుగు జలంధర్, ఎన్నం పాండారి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల వేడుకలు


సంబరాలు చేసుకుంటున్న నాయకులు, కార్యకర్తలు

నవతెలంగాణ-ఏర్గట్ల

బాల్కొండ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీల్‌రెడ్డిపై విజయం సాధించడంతో ఏర్గట్ల మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు ధన్యవాదాలు

- **నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి**

నవతెలంగాణ-కంఠేశ్వర్



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం అనేది శుభ సూచకం అని, అదే విధంగా జిల్లాలో విజయాలను, అపజయాలను స్వీకరిస్తున్నామనినిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రివర్యులు సుదర్శన్ రెడ్డిని, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేగా గెలిచిన భూపతిరెడ్డి నాయకత్వంలో జిల్లాలో ప్రజా సంక్షేమమే దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని తెలిపారు. జిల్లాలో బిఆర్ఎస్ నాయకులు చేసిన ఆగడాలను ,అవినీతిని సమీక్షిస్తూ మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, భూపత్ రెడ్డి నాయకత్వంలో ప్రజారంజక పాలన అందిస్తామని మానాల మోహన్ రెడ్డి తెలిపారు.

ప్రశాంతంగా కౌంటింగ్

- **ఆద్యంతం పర్యవేక్షించిన కలెక్టర్**
- **గెలుపొందిన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేత**
- **కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ సాఫీగా సాగిన ఓట్ల లెక్కింపు**


కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో చివరి అంకమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లా పరిధిలోని ఆర్మూర్, బోధన్, బాన్సువాడ, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ నియోజకవర్గాల్లో పోలైన ఓట్లను నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం లెక్కింపు జరిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డితో కలిసి కౌంటింగ్ ప్రక్రియను ఆద్యంతం పర్యవేక్షణ జరిపారు. దీంతో ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఓట్ల లెక్కింపు సాఫీగా పూర్తయ్యింది. ఉదయం 5.00 గంటల నుండే కౌంటింగ్ కోసం సన్నాహాలు చేపట్టారు. ఎన్నికల పరిశీలకులు, అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో కలెక్టర్ నేతృత్వంలో కౌంటింగ్ సిబ్బంది మూడవ రాండమైజేషన్ నిర్వహించి, ఆ జాబితా ప్రకారంగా సిబ్బందిని ఆయా టేబుళ్ల వద్ద ఓట్ల లెక్కింపు బాధ్యతలు కేటాయించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించిన మీదట, ఈవీఎంలలో నమోదైన ఓట్లను లెక్కిస్తూ రౌండ్ల వారీగా ఫలితాలను వెల్లడించారు. ముందస్తుగానే టేబుళ్ల వారీగా కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, సూక్ష్మ పరిశీలకులతో పాటు స్ట్రాంగ్ రూంల నుండి వెంటదివెంట ఈవీఎంలను కౌంటింగ్ హాళ్లకు తరలించేలా అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయడంతో ఏమాత్రం జాప్యం లేకుండా ఓట్ల లెక్కింపు జరుపుతూ త్వరత్వరగా ఫలితాలు వెల్లడించారు. మధ్యాహ్నం సమయానికే దాదాపుగా ఆరు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు పూర్తి కాగా, ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ అన్ని అంశాలను సరిచూసుకున్న మీదట రిటర్నింగ్ అధికారులు ఫలితాలను వెల్లడిస్తూ,


కౌంటింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది

గెలుపొందిన అభ్యర్థులకు పరిశీలకుల సమక్షంలో ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి గెలుపొందిన పైడి రాకేష్ రెడ్డి(బీజేపీ)కి రిటర్నింగ్ అధికారి వినోద్ కుమార్, బోధన్ సెగ్మెంట్ నుండి గెలుపొందిన పి.సుదర్శన్ రెడ్డి (కాంగ్రెస్)కి రిటర్నింగ్ అధికారి రాజాగౌడ్, బాన్సువాడ నియోజకవర్గం నుండి విజయం సాధించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి(బీఆర్ఎస్)కు ఆ సెగ్మెంట్ రిటర్నింగ్ అధికారి భుజంగరావు, నిజామాబాద్ అర్బన్ నుండి గెలుపొందిన ధన్ పాల్ సూర్యనారాయణ (బీజేపీ)కు రిటర్నింగ్ అధికారి మకరందు, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం నుండి గెలుపొందిన ఆర్.భూపతి రెడ్డి(కాంగ్రెస్)కు రిటర్నింగ్ అధికారి రాజేంద్రకుమార్, బాల్కొండ నియోజకవర్గం నుండి గెలిచిన వేముల ప్రశాంత్ రెడ్డి(బీఆర్ఎస్)కు ఆ సెగ్మెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

కాగా, వెబ్ క్యామ్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ కేంద్రంలోనే ఉండి, ఓట్ల లెక్కింపు పూర్తయ్యేంత వరకు నిశితంగా పర్యవేక్షణ జరిపారు. కౌంటింగ్ కేంద్రాలతో పాటు పరిసర ప్రాంతాలలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి, 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలు చేశారు. కౌంటింగ్ కేంద్రాలలో ఇతరులను అనుమతించలేదు. కౌంటింగ్ సిబ్బందితో పాటు వివిధ బాధ్యతలు నిర్వర్తించిన సిబ్బందిని సైతం క్షుణ్ణంగా తనిఖీలు చేసి కౌంటింగ్ విధులకు పంపించారు. సెల్ ఫోన్ లు, వీడియోలు, కెమెరాలను నిషేధించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ సందర్భంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ఏ.డీ.ఈ తోట రాజశేఖర్ నేతృత్వంలో ట్రాన్స్కో సిబ్బంది చర్యలు తీసుకున్నారు. పకడ్బందీ ఏర్పాట్ల నడుమ అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో పూర్తి పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపును పూర్తి చేసి జిల్లాలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవంతంగా ముగించడంలో జిల్లా యంత్రాంగం సఫలీకృ తమైంది. ఎలాంటి ఆటంకాలు లేకుం డా జిల్లాలో ఎన్నికలను సాఫీగా నిర్వహించ డానికి సహకరించిన వారందరికీ జిల్లా ఎన్నికల అధికారి రాజీవ్ గాంధీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అహరహం శ్రమించిన అధికారులు, సిబ్బందిని అభినందించారు.

కాంగ్రెస్ విజయోత్సవ వేడుకలు

సిరన్‌పల్లిలో సంబరాలు

నవతెలంగాణ-నవీపేట్

మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి స్వగ్రామం మండలంలోని సిరన్ పల్లి గ్రామంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం టపాకాయలు పేల్చి, డ్యాన్సులు చేసి సంబరాలు చేసుకున్నారు. సుదర్శన్ రెడ్డి 3062 ఓట్ల మెజార్టీతో షకీల్ అమీర్‌పై గెలుపొందడంతో సిరన్ పల్లిలో సంబరాలు చేసుకున్నారు. గెలిచిన సందర్భంగా సుదర్శన్ రెడ్డి గ్రామ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.


ర్యాలీలో పాల్గొన్న సుదర్శన్‌రెడ్డి

ఇందల్‌వాయిలో..

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఎన్నో ఏళ్ల తర్వాత నిజామాబాద్ రూరల్‌లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అభ్యర్థి జయకేతనం ఎగరవేయడంతో హర్షిస్తూ ఆదివారం తిర్మన్ పల్లి ఎంపిటిసి చింతల కిషన్, రాజేందర్ రెడ్డి, హబిబ్, మోహ్సిన్ అధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి టపాసులు పేలుస్తూ మిఠాయిలు పంచారు. రహదారుల వెంట జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్, భూపతిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఏర్పడే ప్రభుత్వం తో పేదలకు నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందజేస్తుందని వారన్నారు. ఈసారి జరిగిన ఎన్నికల్లో ప్రజలు నియోజకవర్గమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పట్టారని కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారన్నారు కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తజోద్దీన్,దూమ, ప్రవీణ్ గౌడ్, జంగిలి లక్ష్మి, ఖాజు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

గ్రామాల్లో సంబురాలు

నవతెలంగాణ-మాక్లూర్

ఆర్మూర్ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో 29,302 ఓట్ల మెజారిటీతో గెలుపొందటంతో కార్యకర్తలు గ్రామాల్లో సంబురాలు ఆదివారం జరుపుకుంటు న్నారు. నిజామాబాద్ లోని కంఠేశ్వర్ కౌంటింగ్ కేంద్రం నుంచి ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ వరకు కార్యకర్తలతో బైక్ ర్యాలీతో వెళు న్నారు. ఆయన వెంట ఆయన కూతురు సుచరిత రెడ్డి, నాయకులు ఉన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు రవి యాదవ్, నాయకులు రాజశేఖర్, బిల్లో రాజేశ్వర్, నరేష్ గౌడ్, హన్మ గౌడ్, గంగాధర్, కార్తిక్, సాయి కుమార్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ర్యాలీ..

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధిక సీట్లు గెలుచుకుని అధికారాన్ని చేజికించుకోవడంతో కార్యకర్తలు గ్రామాల్లో సంబురాలు చేసుకున్నారు. బైక్ ర్యాలీ నిర్వహించారు. బాణసంచా పేల్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్, మాజీ సర్పంచ్ రాజేందర్, జాఫర్, జైల్‌సింగ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సంబరాల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

ఆర్మూర్‌లో వికసించిన కమలం

- పైడి రాకేష్‌రెడ్డిదే విజయం
- రెండో స్థానంలో కాంగ్రెస్
- మూడోస్థానానికి బీఆర్‌ఎస్

అభ్యర్థి (పార్టీ) (రౌండ్‌ల వారీగా) ఆర్మూర్	1వ	2వ	3వ	4వ	5వ	6వ	7వ	8వ	9వ	10వ	11వ	12వ	13వ	14వ	15వ	16వ	మొత్తం
పైడీ రాకేష్ రెడ్డి (బీజేపీ)	4812	3953	5276	4638	5450	5401	4739	5092	4318	4520	5074	4723	3982	2969	4779	1925	71,651
పొద్దుటూరి వినయ్ రెడ్డి (కాంగ్రెస్)	3531	3875	2731	2062	1659	2186	2970	2274	2267	2751	2783	1820	3175	4663	2876	726	42,349
ఆశన్నా గారి జీవన్ రెడ్డి (బీఆర్‌ఎస్)	2292	2518	2198	2652	2093	2358	2603	2633	2631	2581	2382	3002	2719	2415	2890	1084	39,051

నవతెలంగాణ-ఆర్మూర్

ఉమ్మడి జిల్లాలోనే రాజకీయాలకు వేదికగా నిలిచిన ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు విలక్షణ తీర్పునిచ్చారు. ఆదివారం వెలువడిన ఫలితాల్లో మొట్టమొదటిసారిగా కాషాయ జెండా ఎగరవేయడం గమనార్హం. నియోజకవర్గంలో ఎన్నడు కనివిని ఎరుగని రీతిలో తొలిసారిగా గడ్డపై కాషాయజండా ఎగిరింది. కొత్త ముఖాన్ని ఆదరిస్తారా అన్న అనుమానాన్ని పక్కనపెట్టి, ప్రజలు బిజెపికి మద్దతుగా నిలిచి రాకేష్ రెడ్డిని విజయకేతనం అందించారు. మొత్తం 16 రౌండ్లలో బిజెపి అభ్యర్థి రాకేష్ రెడ్డికి 71,651 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ రెడ్డికి 42,349 ఓట్లు వచ్చి రెండో స్థానంలో నిలిచారు. కాగా ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డికి 39,051 ఓటు వచ్చి మూడో స్థానంలో నిలిచారు. బీజేపీ అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి 29,302 ఓట్ల తేడాతో విజయం సాధించినట్లు ఆర్మూర్ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వినోద్ కుమార్ ప్రకటించి, పైడి రాకేష్ రెడ్డికి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.

ఇప్పటివరకు గెలుపొందిన ఎమ్మెల్యేలు...

నియోజకవర్గం నుండి 1952లో సోషలిస్ట్ పార్టీ తరపున అర్గుల్ రాజారాం పోటీ చేసి గెలుపొందారు. 1957లో కాంగ్రెస్ అభ్యర్థిగా టీ అంజయ్య గెలుపొందగా, 1962, 67, 72 సంవత్సరాల వరకు మూడు పర్యాయాలు అంక్సాపూర్‌కు చెందిన రంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1978, 1983లో శనిగరం సంతోష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందగా 1985 మధ్యంతర ఎన్నికల్లో ఏలేటి మైపాల్ రెడ్డి రెడ్డి టిడిపి తరపున గెలుపొందారు. 1989లో కాంగ్రెస్ నుండి శనిగరం సంతోష్ రెడ్డి, 1994లో టిడిపి నుండి ఏలేటి అన్నపూర్ణమ్మ, 1999 కాంగ్రెస్ నుండి బాజిరెడ్డి గోవర్ధన్, 2004లో కాంగ్రెస్ నుండి శనిగరం సంతోష్ రెడ్డి, 2009లో టిడిపి నుండి ఏలేటి అన్నపూర్ణమ్మ, 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఆశన్న గారి జీవన్ రెడ్డి గెలుపొందారు. 2023 ప్రస్తుతం బిజెపి నుండి పైడి రాకేష్ రెడ్డి విజయం సాధించారు.



గెలుపొందినట్టు ధృవీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి

ప్రజాస్వామ్యాన్ని గెలిపించారు

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

ప్రజల ఆశీర్వాదంతో గెలిచానని నియోజకవర్గంలోని నిరంకుశ పాలన, హత్య రాజకీయాలను రూపుమాపుతానని రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా తన నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు నాయకులు పెద్దోళ్ల గంగారెడ్డి, కంచెట్టి గంగాధర్, జీవి నరసింహారెడ్డి, యామాద్రి భాస్కర్, రోహిత్ రెడ్డి, ఆకుల రాజు, శ్రీనివాస్, కౌన్సిలర్ పాలెపు రాజు, దుగ్గి విజయ్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

సేవా కార్యక్రమాలే ధ్యేయంగా..

ఆర్మూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందిన పైడి రాకేష్ రెడ్డి గత కొన్ని సంవత్సరాల నుండి నియోజకవర్గంలోని బడుగు బలహీన పేద ప్రజల కష్టాలను వారి సమస్యలను తెలుసుకుంటూ ఆర్థిక సహాయం అందిస్తూ వచ్చారు. వీరి కుమార్తె పైడి సుచరిత రెడ్డి, భార్య రేవతి రెడ్డి లు నిర్విరామ కృషి చేశారు. హైదరాబాదులో ఒక్క రూపాయికి వైద్యం అందిస్తూ సేవలను మరింత పెంచారు.

మండలంలోని అంకాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, బిజెపి అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి సమీప కాంగ్రెస్ అభ్యర్థి వినయ్‌రెడ్డిపై 29,302 ఓట్లతో గెలుపొందారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, పీయూసీగా చైర్మన్‌గా, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆశన్న గారి జీవన్ రెడ్డి ఓటమి పాలయ్యారు.

మొదటి రౌండు నుంచే దూసుకెళ్లిన పైడి రాకేష్ రెడ్డి

జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన ఎన్నికల ఫలితాలలో బిజెపి అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి మొదటి రౌండ్ నుంచి దూసుకెళ్లారు. పైడి రాకేష్ రెడ్డికి పోస్టల్ బ్యాలెట్ 1003 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డికి పోస్టల్ బ్యాలెట్ 635 వచ్చాయి. బీఆర్ఎస్‌కు పోస్టల్ బ్యాలెట్ 342 వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డిపై పైడి రాకేష్ రెడ్డి 29,302 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి వినోద్ కుమార్ నుండి పైడి రాకేష్ రెడ్డి ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు.

హోరాహోరీ పోరులో

ప్రశాంత్‌రెడ్డిదే విజయం

- ఉత్కంఠ రేపిన బాల్కొండ ఫలితం
- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య తీవ్ర పోటీ
- చివరి మూడు రౌండ్లతో గట్టెక్కిన అభ్యర్థి

నవతెలంగాణ-బాల్కొండ

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆదివారం ప్రకటించిన సందర్భంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ప్రతి రౌండ్లో ఈ రెండు పార్టీల అభ్యర్థులు మెజార్టీ పరంగా హెూరాహెూరీ కొనసాగింది. మొదటి రౌండ్ తర్వాత దాదాపు 13వ రౌండ్ వరకు మెజారిటీలో కొనసాగిన కాంగ్రెస్ అభ్యర్థి సునీల్ కుమార్ 14వ రెండు తర్వాత బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి కి మెజారిటీ వేగంగా పెరిగింది. ఈ ఉత్కంఠ పోరులో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని విజయం వరించింది. ప్రశాంత్ రెడ్డికి 70417 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ 65884 ఓట్లతో తీవ్ర పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచారు. బిజెపి అభ్యర్థి ఏలేటి అన్నపూర్ణమ్మ 30250 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. చివరి మూడు రౌండ్లు బీఆర్ఎస్ కు అనుకూలంగా రావడంతో బీఆర్ఎస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి విజయంతో ఉత్కంఠకు తెరపడింది.



గెలుపొందినట్టు ధృవీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి

మూడవ సారి

దీవించిన ప్రజలకు ధన్యవాదాలు

- గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు కృతజ్ఞతలు
- ఎన్ని విష ప్రచారాలు చేసినా ఓడించలేకపోయారు
- ప్రజల కోసం సేవకుడిగా పనిచేస్తా
- కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలుకు పోరాడుతా
- బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్

తనపై విష ప్రచారం చేసిన విపక్షాలు తన మెజారిటీని తగ్గించగలిగాయే తప్ప ఓడించలేకపోయాయని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం హాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం ఆయన మాట్లాడారు. మూడోసారి కూడా దీవించి అసెంబ్లీకి పంపుతున్న నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులకు ప్రశాంత్ రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. విపక్షాలు తనపై, తన కుటుంబంపై విష ప్రచారాలు చేసినా నమ్మకుండా ప్రజలు గెలపించారన్నారు. ప్రత్యర్థులు చాలా రకాలుగా అబద్దపు ప్రచారాలు చేశారన్నారు. విష ప్రచారాలతో తన మెజారిటీని తగ్గించగలిగారే గానీ తనను ఓడించలేకపోయారని గుర్తుచేశారు. గంజాయి వ్యాపారం చేస్తున్నామని అబద్ధపు ప్రచారాలు చేసినా నాగరికత లేని మనుషులపై మాట్లాడటం ఇష్టం లేక ఊరుకున్నానన్నారు. కానీ అపోహలు కల్పించి మెజారిటీని మాత్రమే తగ్గించగలిగారన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వండని సెంటిమెంటును ప్రయోగించినా ప్రజలు మాత్రం తనపైనే నమ్మకం ఉంచారన్నారు. కేసీఆర్ నాయకత్వంలో ప్రజలకు సేవ చేస్తానన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలుకు, వారిచ్చిన ప్రతి హామీ నెరవేర్చేలా ప్రజల పక్షాన నిలబడతానన్నారు. కేసీఆర్ అమలు చేసిన అనేక రైతు, పేదల అనుకూల కార్యక్రమాలు కొనసాగించేలా నిత్యం ప్రజల పక్షాన్నే ఉంటామన్నారు. ప్రజాస్వామ్యం లో ప్రజల నిర్ణయం శిరోధార్యమని, ప్రజా తీర్పును గౌరవిస్తామని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చాలా అబద్దపు ప్రచారాలకు పాల్పడి, ప్రజలను గందరగోళానికి గురి చేయడం వల్ల మెజారిటీ మీద ప్రభావం పడిందేమో గానీ, తన విజయాన్ని మాత్రం ఆపలేకపోయారని, గెలుపును ప్రభావితం చేయలేకపోయారని అన్నారు.



అభ్యర్థి (పార్టీ) (రౌండ్‌ల వారీగా) బాల్కొండ	1వ	2వ	3వ	4వ	5వ	6వ	7వ	8వ	9వ	10వ	11వ	12వ	13వ	14వ	15వ	16వ	17వ	18వ	మొత్తం
వేముల ప్రశాంత్‌రెడ్డి (బీఆర్‌ఎస్)	2989	3655	3067	3774	3290	3632	4109	3435	3250	3428	4092	4673	4528	5029	4875	4237	5154	2646	69,863
ముత్యాల సునీల్‌కుమార్ (కాంగ్రెస్)	2531	3112	5161	3581	5328	4591	4926	4192	4637	3360	3138	2595	2531	3154	3653	3931	2715	1793	65,025
ఏలేటి అన్నపూర్ణ (బీజేపీ)	2832	1589	1659	1948	877	945	1754	1494	1558	2385	1084	2063	2832	1749	1668	2047	1662	814	29,953

నిజామాబాద్ అర్బన్ ధన్‌పాల్‌దే

- ఎంఎల్ఎగా బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ ఘన విజయం
- ప్రతి రౌండ్‌లో ఆధిక్యత

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ప్రజలు పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీకి రెండు పర్యాయాలు భారీ మెజార్టీతో గెలిపించినప్పటికీ, 2023 ఎన్నికల్లో సేవ చేసే ప్రజా నాయకుడికి, ప్రజల మధ్య ఉండి, ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తానని పదేపదే చెప్పనే, ప్రతిరోజు నిజామాబాద్ అర్బన్ ప్రజలకు తానున్నానంటూ ముందుకు వెళ్లి వారి సమస్యలను తన సమస్యగా, బాధ్యతగా వాటిని పరిష్కరించే దిశగా ముందుండి నడిచిన నాయకుడు ధన్పాల్ సూర్యనారాయణ. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్ ప్రజలు ఘన విజయం సాధించి పెట్టారు. ఎంతో చారిత్రాత్మకమైన ఇందూరులో త్రిముఖ పోరులో రెండు పర్యాయాలుగా ప్రభుత్వ పక్షమున్న నాయకుడు ఒకరైతే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న సమయంలో మంత్రి పదవులు చేపట్టిన అభ్యర్థి మరోవైపు ఉన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నాయకుడు మహ్మద్ అలీ షబ్బీర్ ఉన్నప్పటికీ ఇందూరు ప్రజలు బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తాకు ఘనవిజయం అందించారు. ఆదివారం జరిగిన అసెంబ్లీ ఫలితాలలో ప్రతి రౌండ్‌కు ఉత్కంఠ నెలకొంది. మొదటి నుండి ఆధిక్యత ప్రదర్శించిన ధనపాల్ సూర్యనారాయణ 7వ రౌండ్ వచ్చే సరికి కొంత వెనుకబడ్డారు. తర్వాత వచ్చిన రౌండ్లలో అనూహ్యంగా ఆధిక్యత పెరిగింది. ఈ ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీల మధ్య గట్టి పోటీ నెలకొన్నప్పటికి సిట్టింగ్ ఎమ్మెల్యే గణేష్ బిగాలకు 44,598 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీకి 59,104 ఓట్లు, బీజేపీ అభ్యర్థి ధనపాల్ సూర్య నారాయణకు 73,724 ఓట్లు నమోదు అయ్యాయి. అర్బన్ ఎన్నికల్లో 21 రౌండ్ ముగిసే సరికి బీజేపీ అభ్యర్థి సమీప ప్రత్యర్థి షబ్బీర్ అలీపై 14,620 ఓట్లతో ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన ధనపాల్ సూర్య నారాయణకు నిజామాబాద్ అర్బన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. అర్బన్ గెలుపుతో బీజేపీ శ్రేణులు, అభిమానులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.


గెలుపొందినట్టు ధృవీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారి

ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి

నిజామాబాద్ అర్బన్ ఎంఎల్ఏగా విజయం సాధించిన ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మీడియా మిత్రులతో మాట్లాడుతూ ఈ విజయం నాది కాదు.. నిజామాబాద్ ప్రజలది.. నా ఈ విజయానికి ప్రతిక్షణం పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలని తెలిపారు. ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, సేవ చేసుకునేందుకు నిజామాబాద్ నగర ప్రజలు ఈ భాగ్యం కలిగించారని అన్నారు. ఈ విజయం అందించిన ప్రతి ఒక్కరికి పాదాభివందనాలు అని తెలిపారు. ప్రజలకు అనుకూలంగా ఎన్నడు లేని విధంగా అర్బన్‌ని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.

అభ్యర్థి (పార్టీ) (రౌండ్‌ల వారీగా) నిజామాబాద్ అర్బన్	1వ	2వ	3వ	4వ	5వ	6వ	7వ	8వ	9వ	10వ	11వ	12వ	13వ	14వ	15వ	16వ	17వ	18వ	19వ	20వ	21వ	మొత్తం
ధన్‌పాల్ సూర్యనార్యాణ గుప్తా (బీజేపీ)	4236	3873	4007	4801	1190	463	2171	5991	6828	4212	5556	5685	6269	5353	5681	5840	320	906	146	68	128	73724
మహ్మద్ షబ్బీర్ అలీ (కాంగ్రెస్)	1548	2882	1732	2367	4309	5452	4540	1473	974	1558	1366	1602	774	1673	1252	1148	4851	4747	5537	5755	3564	59104
బిగాల గణేష్ గుప్తా (బీఆర్ఎస్)	1671	2513	1235	1757	3143	2706	2136	2803	2200	2539	1728	1633	1263	2287	1817	1564	2256	2077	2606	2849	1815	44598

నిజామాబాద్ రూరల్ హస్తగతం

- 21621 మెజారిటీతో భూపతిరెడ్డి ఘన విజయం
- ప్రతిరౌండ్‌లో లీడింగ్

అభ్యర్థి (పార్టీ) (రౌండ్‌ల వారీగా) నిజామాబాద్ రూరల్	1వ	2వ	3వ	4వ	5వ	6వ	7వ	8వ	9వ	10వ	11వ	12వ	13వ	14వ	15వ	16వ	17వ	18వ	19వ	20వ	21వ	మొత్తం
డా.భూపతిరెడ్డి (కాంగ్రెస్)	3246	7239	4300	3126	4402	3827	3780	2987	3650	2749	2744	2953	4263	3790	4310	4391	2971	3797	3763	3910	4771	77,723
బాజిరెడ్డి గోవర్ధన్ (బీఆర్ఎస్)	2751	5592	2544	2478	2501	2632	2406	3543	3263	3047	2021	2922	1848	2669	2902	2504	2731	2470	2811	1871	2948	56,102
దినేష్ కులాచారి (బీజేపీ)	2123	4981	2666	3073	2001	2944	2353	2745	3392	3228	2356	2356	2183	2573	2331	2202	2788	1887	1280	1040	689	49,268

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదివారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ఫలితాల్లో 21,621 మెజార్టీతో విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భూపతిరెడ్డికి 77,723 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు 56,102, బీజేపీ అభ్యర్థి దినేష్‌కుమార్‌కు 49,268 ఓట్లు వచ్చాయి. భూపతిరెడ్డి విజయం సాధించినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేంద్రకుమార్ ప్రకటించారు. 21 రౌండ్ల ఫలితాల్లో ప్రతి రౌండ్లోనూ కాంగ్రెస్ పార్టీకి లీడ్ వచ్చింది. రూరల్ నియోజకవర్గంలో మొత్తం 2,53,233 ఓట్లు ఉండగా 1,93,556 ఓట్లు పోలయ్యాయి. మొత్తం 76.43 శాతం ఓట్లు పోలవ్వగా మహిళలు 1,10,888, పురుషులు 82,665 ఓట్లు పోలయ్యాయి. అసెంబ్లీ ఎన్నికలు-2023 నిజామాబాద్ రూరల్‌లో మొదటి మొదటి రౌండ్ నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆధిక్యం చివరి వరకు కొనసాగింది. 10వ రౌండ్‌లోనే బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కులచారి దినేష్ కుమార్‌కు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థుల కంటే 181ఓట్లు అధికంగా వచ్చాయి. మొదటి రౌండ్ నుండి మొదలుకొని 21రౌండ్ల వరకు డాక్టర్ భూపతి రెడ్డి అదిక్యం ప్రదర్శించారు. విజయం సాధించిన భూపతిరెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.


ధృవీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారి

ప్రజల ఆకాంక్షల మేరకే నడుచుకుంటా

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ప్రజల ఆకాంక్షల మేరకే నడుచుకుంటానని, మొట్టమొదటి ప్రాధాన్యత కింద ప్రాణహిత చేవెళ్ల 21 ప్యాకేజ్ ద్వారా నియోజకవర్గానికి లక్ష ఎనభై వేల పై చిలుకు ఎకరాలకు సాగునీరు అందజేయడానికి ప్రత్యేక కృషి చేస్తానని, ఇదే కాకుండా ప్రభుత్వ ఆసుపత్రులు, విద్య, గ్రామాల్లో ఇతరత్రా మౌలిక సదుపాయాల కల్పనకు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కోసం పరిశ్రమల ఏర్పాటుకు శక్తివంతన లేకుండా కృషి చేస్తానని నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఆదివారం పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన ఎన్నికల కౌంటింగ్ లో విజయం సాధించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2001 నుండి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉద్యమాన్ని ఉధృతం చేశానని, ఉద్యమ నాయకుడిగా ఆనాడు కెసిఆర్ టికెట్ ఇవ్వకుండా ఇతరులకు కేటాయించిన రాష్ట్రం కోసం కృషి చేశానని తెలిపారు. పలుమార్లు టికెట్ ఇస్తానని చెప్పి ఇతరులకు ఇచ్చారని, మాట ఇచ్చి తప్పడం వారికే చెల్లిందన్నారు. ఎమ్మెల్సీ పదవి వచ్చినా మూడేళ్లకే పదవిని త్యాగం చేసి 2018 లో రూరల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయా నన్నారు. ఆనాటి నుంచి ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచ కుంటూ టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా చేసిందని ప్రతి గడపగడపకు తిరుగుతూ వివరించడం జరిగిందన్నారు. ప్రజలు పదేళ్ల టిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్‌కు పట్టం కట్టారని వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఆరు గ్యారెంటీలు ఆరు నూరైనా పూర్తి చేసే బాధ్యత నాపై ఉందన్నారు. వైద్య వృత్తిని వదిలి ప్రజాసేవ చేయాలనే దృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చానని ప్రజలకు ఏ కష్టసుఖాలు వచ్చిన వెన్నంటే ఉంటానని ప్రతి గ్రామంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ అందజేస్తామని డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా వారి అభీష్టం మేరకే నడుచుకోవడం జరుగుతుందని అన్నారు. నీతికి నిజాయితీకి ఈ ఎన్నికలు జరిగాయని, ప్రజలు నిజాయితీగా ఉన్న తనకు బ్రహ్మాండమైన విజయాన్ని అందజేయడం శుభసూచకం అన్నారు.

ప్రజాతీర్పును శిరసా వహిస్తా

- ఆరు నెలల్లో వారి పాలన ప్రజలే చూస్తారు
- ఆరు గ్యారెంటీలు అమలు చేస్తే రాష్ట్రాన్ని అమ్మాల్సి వస్తుంది
- మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఆదివారం జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో పరాజయం పొందిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాలిటెక్నిక్ గ్రౌండ్లో విలేకరులతో మాట్లాడుతూ..



నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తానని అన్నారు. నియోజకవర్గాన్ని గడిచిన పదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశానని అయినప్పటికీ ప్రజలు అభివృద్ధికి ఓటు వేయకుండా మోసపూరిత మాటలు చెప్పే నాయకులకు ఓటు వేసి గెలిపించారని, వారి పాలన ఎలా ఉంటుందో ఆరు నెలల్లో ప్రజలే చూస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు రాష్ట్రంలో అమలు చేస్తే తెలంగాణ రాష్ట్రాన్ని అమ్మాల్సి వస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు కాదని, ప్రజలు కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు పట్టం కట్టారని, దీని ద్వారా ప్రజలు అభివృద్ధి పరంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. పదిసంవత్సరాల పాటు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించిన సిఎం కేసీఆర్‌కు, రూరల్ నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు ఓటమి పట్ల ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వేవ్ కనబడుతుందని, కనివిని ఎరుగని రీతిలో రూరల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, ఇదే కాకుండా ప్రజల కష్టసుఖాల్లో సైతం పాలు పంచుకున్న ఓటమి చెందడం ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తుందని బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు.

నవతెలంగాణ

ఎల్లారెడ్డి గడ్డ.. కాంగ్రెస్ అడ్డ..

అభ్యర్థి (పార్టీ) (రౌండ్‌ల వారీగా)	1వ	2వ	3వ	4వ	5వ	6వ	7వ	8వ	9వ	10వ	11వ	12వ	13వ	14వ	15వ	16వ	17వ	18వ	19వ	20వ	21వ	మొత్తం పోస్టల్ బ్యాలెట్‌తో సహా
మదన్‌మోహన్‌రావు (కాంగ్రెస్)	4841	4333	4566	4648	3442	3250	3714	3961	4080	4742	4157	5885	4733	5007	4222	6332	4595	3459	4445	1547	317	86989
జాజాల సురేందర్ (బీఆర్ఎస్)	4063	4064	3727	3535	3166	2969	2853	2667	3160	3295	3271	3699	2947	3110	2621	3192	3753	2590	2960	866	147	62688
వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి (బీజేపీ)	826	1375	1336	1219	2661	1560	1533	2209	1396	1473	1699	1124	1356	1103	833	982	1319	1296	1125	254	31	27000



కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ రావు గెలుపు

- 23,621 మెజార్టీతో జాజాలపై విజయం
- నియోజకవర్గంలో కాంగ్రెస్ సంబురాలు

నవతెలంగాణ-లింగంపేట్

ఎల్లారెడ్డి నియోజకవర్గం హస్తగతమైంది. ఎల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే జాజాల సురేందర్‌పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్ రావు 23,621 మెజార్టీతో విజయం సాధించారు.

మొట్టమొదట ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు మొదటి రౌండు నుంచి మదన్‌మోహన్ ఆధిపత్యం కొనసాగిస్తూ వచ్చారు. నాగిరెడ్డిపేట్, లింగంపేట్ మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్‌కు పెద్ద మొత్తంలో ఓట్లు వచ్చాయి. మిగతా మండలాల్లో సైతం కాంగ్రెస్ పార్టీనే ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో గెలుపునకు బాటలు వేసింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్‌కు 86,276 ఓట్లు వచ్చాయి. అధికార పార్టీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ 62,655 ఓట్లు వచ్చాయి. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డికి 26,709 ఓట్లు పోలయ్యాయి. దీంతో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్మోహన్ ఎల్లారెడ్డిని హస్తగతం చేసుకున్నారు. అదేవిధంగా బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి జమున రాథోడ్‌కు 1955 ఓట్లు వచ్చాయి. అదేవిధంగా పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మదన్ మోహన్‌కు అధికంగా ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డిలో ఎగరవేయడంతో ప్రధాన పార్టీలన్నీ కంగుతున్నాయి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్మోహన్ కు ఎల్లారెడ్డి ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

గ్రామగ్రామాన సంబురాలు..

కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడంతో గ్రామగ్రామాన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు.



ఘనంగా కాంగ్రెస్ సంబురాలు

నవతెలంగాణ-సదాశివనగర్/రామారెడ్డి/తాడ్వాయి

మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యేగా మదన్ మోహన్ గెలుపొందిన సందర్భంగా ఆదివారం టపాసులు, డీజేల ముందర నృత్యాలు నిర్వహించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



రామారెడ్డి : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో కామారెడ్డి నియోజకవర్గం గ్రామాల్లో బీజేపీ నాయకులు, ఎల్లారెడ్డి నియోజకవర్గ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవాలను ఆదివారం నిర్వహించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకొని విజయోత్సవాన్ని నిర్వహించారు. కామారెడ్డి నియోజకవర్గ గ్రామాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు ధన్యవాదాలు తెలుపుతూ, విజయోత్సవర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.




తాడ్వాయిలో కాంగ్రెస్ సంబరాలు..

తాడ్వాయి : ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్‌రావును ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారు. తాడ్వాయి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.

నా విజయం ప్రజలకు అంకితం

నా విజయం ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని ప్రజలకు అంకితం చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన మదన్ మోహన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలింగ్ కేంద్రం సమీపంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఎల్లారెడ్డి ప్రజలు భారీ మెజార్టీతో ఓట్లు వేసి విజయాన్ని అందించారని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తానన్నారు. నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాల నుంచి గ్రామగ్రామాన సమస్యలున్నాయని, ప్రతి కుటుంబ సభ్యులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తానన్నారు. నాయకులతో వచ్చిన వారికి పనిచేసే ప్రసక్తే లేదన్నారు. ప్రజలే గెలిపించారని ప్రజలకు పనిచేసే పెడతానన్నారు. సేవకునిగా పనిచేసి ఆపదలో ఆదుకుంటానన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజల వద్దకు పాలన అందించి తీరుతామన్నారు. నాయకులు చెప్పే వినే వ్యక్తిని కాదన్నారు. ప్రజలకు అవసరమైన పనులు చేస్తామన్నారు. అవసరమైతే రెవెన్యూ పోలీస్‌శాఖలో అధికారులను బదిలీ చేసి కొత్త వారిని తీసుకొస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డిలో ఓడిపోవడం సిగ్గుచేటని అన్నారు.

ప్రమాదవశాత్తు చెరుకుతోట దగ్ధం



దగ్ధమైన చెరుకు తోట

నవతెలంగాణ-గాంధారి

ప్రమాదవశాత్తు చెరుకుతోట దగ్ధమైంది. ఈ ఘటన గాంధారి మండలంలోని చిన్న పోతంగల్ గ్రామంలో చోటుచేసుకుంది. చిన్న పోతంగల్ గ్రామానికి చెందిన ఆకిటి నారాయణ తండ్రి సంగయ్యకు చెందిన రెండెకరాల చెరుకు తోట పూర్తిగా దగ్ధమైంది. సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని రైతు నారాయణ తెలిపారు. ప్రభుత్వం స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని రైతు నారాయణ కోరారు.

బద్ది పోచమ్మకు బోనాల జాతర

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని శ్రీ కాలభైరవ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం బద్ది పోచమ్మకు బోనాలతో, నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రెండవ రోజు ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ భక్తుల కోసం అన్ని ఏర్పాట్లను చేసింది. కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు, పూజారులు శ్రీనివాస్ శర్మ, మనీష్ శర్మ సిబ్బంది సురేందర్, నాగరాజు తదితరులున్నారు.

కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



బారికేడ్లను ఏర్పాటు చేసిన పోలీసులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ మైదానంలో ఆరు నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఉదయం ప్రారంభం కాగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా పోలీస్ కమిషనర్ కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు కిలోమీటర్ వరకు 144 సెక్షన్ అమలులో ఉంచారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అన్ని చర్యలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తీసుకున్నారు. అలాగే ఎక్కడ కూడా ర్యాలీలు జరగకుండా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ దగ్గరుండి ఎక్కడికక్కడ చర్యలు పకడ్బందీగా చేపట్టి అన్ని దారులను మూసి ఉంచారు. అలాగే నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో తమ సిబ్బంది మొత్తం పాలిటెక్నిక్ మైదానం చుట్టుపక్కన ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అలాగే ప్రజలకు ట్రాఫిక్ డైవర్షన్ నేపథ్యంలో అన్ని రకాల చర్యలను చేపట్టి కౌంటింగ్ పూర్తి అయ్యేవరకు అక్కడే బందోబస్తులో ఉన్నారు.

దరిద్రం పోయింది.. అభివృద్ధి మిగిలింది

- మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-నవీపేట్

తెలంగాణ రాష్ట్రంతో పాటు బోధన్‌కి పట్టిన దరిద్రం పోయిందని, ఇక ప్రజల అభివృద్ధి మిగిలిందని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్వగ్రామం సిరన్‌పల్లిలో హనుమాన్ ఆలయంలో పూజలు చేసుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, ఆరోగ్యం రైతుల సంక్షేమాన్ని కాపాడుతుందని అన్నారు. తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు.



యాచకురాలి మృతి

- అంత్యక్రియలు నిర్వహించిన ఎస్సై



అంత్యక్రియల్లో పాల్గొన్న ఎస్ఐ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా గ్రామంలో యాచకురాలు కామెర్ల వ్యాధితో మృతిచెందగా స్థానికులు ఎస్సై ఉదయ్ కుమార్‌కు సమాచారం అందించారు. ఆయన ఘటనా స్థలానికి విచ్చేసి పరిస్థితులను సమీక్షించారు. బోధన్ పట్టణానికి చెందిన రావుల గంగారం, అతని కుమార్తె రావుల లక్ష్మిలు యాచకురాలిగా గత కొన్ని రోజులుగా రెంజల్ మండలంలో తలదాచుకునే వారని, శనివారం రాత్రి ఆమె మృతి చెందగా ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఎస్సై ఉదయ్ కుమార్ సిబ్బందితో పాటు స్థానికుల సహాయ సహకారాలతో అంత్యక్రియలను నిర్వహించారు.

ఇద్దరు ఉద్దండులున్నా..

వెంకట రమణారెడ్డిదే గెలుపు

- సీఎం కేసీఆర్‌పై 5810 ఓట్ల మెజార్టీతో విజయం
- మూడో స్థానంలో రేవంత్‌రెడ్డి

అభ్యర్థి (పార్టీ) (రౌండ్‌ల వారీగా)	1వ	2వ	3వ	4వ	5వ	6వ	7వ	8వ	9వ	10వ	11వ	12వ	13వ	14వ	15వ	16వ	17వ	18వ	19వ	మొత్తం పోస్టల్ బ్యాలెట్‌తో సహా
వెంకట రమణారెడ్డి (బీజేపీ)	2717	2553	2555	3446	2334	3158	3316	3723	1977	3306	4154	4920	3509	3768	4858	2967	4295	3481	4161	66652
చంద్రశేఖర్‌రావు (బీఆర్ఎస్)	2695	3243	2363	2476	3356	3551	2870	3537	4027	2625	2595	3315	3609	3457	3061	3389	3361	3234	2624	59911
రేవంత్‌రెడ్డి (కాంగ్రెస్)	3607	4051	3228	2679	2701	3498	2751	3922	3449	3064	3723	1779	2591	2555	1821	2663	2337	2331	1546	54916

నవతెలంగాణ-కామారెడ్డి

ఐదేండ్ల కృషి ఫలించింది. కామారెడ్డి ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణారెడ్డి విజయం సాధించారు. కామారెడ్డిలో ఎన్నికల ఫలితాలు ఉత్కంఠ భరితంగా సాగాయి. మొదటి ఐదు రౌండ్ల వరకు వెనుకంజలో ఉన్న రమణారెడ్డి ఆరో రౌండ్ నుంచి పుంజుకున్నారు. పదో రౌండ్ నుంచి వెనుకకు తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా వరుస రౌండ్లలో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ 5810 ఓట్ల మెజార్టీతో ఆ ఇద్దరిపై విజయం సాధించారు. వెంకట రమణారెడ్డి ఉమ్మడి జిల్లా ఉన్న సమయంలో జిల్లా పరిషత్ చైర్మన్‌గా కొనసాగిన సమయంలోనే ప్రజలకు ఏ పని కావాలన్నా రూపాయి ఆశించకుండా పనిచేశాడని మంచి పేరు ఉంది. ఆ పేరే అతన్ని ఈ ఎన్నికల్లో గెలిపించిందని బిజెపి నాయకులు పేర్కొంటున్నారు.

2018 ఎన్నికల్లో బిజెపి నుంచి కామారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పొందిన కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఎలాంటి నిరాశ, నిస్పృహలకు లోను కాకుండా 'నేను ప్రజల మనిషిని.. ప్రజలతోనే ఉంటాన'ంటూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానని ముందుకు వెళ్లి వారి పక్షాన ధర్నాలు, రాస్తారోకోలు చేసి ప్రతి వారికి నేనున్నానని భరోసా



గెలుపొందినట్టు ధృవీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారి

కల్పించారు. ఈ సారి ఎన్నికల్లో ఇద్దరు ఉద్దండులు పోటీ చేసిన వారిపై గెలుపును సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, సీఎం కేసీఆర్, కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డి పోటీ చేసినా కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు వారికి ప్రాధాన్యత ఇవ్వకుండా లోకల్‌గా ఉంటూ తమ కష్టాలను తీరుస్తున్న వెంకటరమణారెడ్డికే పట్టం కట్టారు.

గత ఐదు సంవత్సరాల నుంచి రైతుల కోసం, మహిళల కోసం, ఐకెపి సిబ్బంది కోసం తదితర సమస్యలపై ముందుండి పోరాడి వారి సమస్యలను పరిష్కరించిన వ్యక్తిగా ప్రజల్లో గుర్తింపు ఉంది. కామారెడ్డికి మాస్టర్ ప్లాన్ వచ్చిన విషయంలో 9 గ్రామాల ప్రజలను కలుపుకొని వారి సమస్య నిలువుదల అయ్యేవరకు సొంత డబ్బులను ఖర్చుపెట్టి వారి పక్షాన పోరాడి వారి సమస్యను పరిష్కరింపజేశారు. ఐకెపి డ్వాక్రా మహిళల కోసం వారికి రావలసిన శ్రీనిధి రుణాలు, వడ్డీ లేని రుణాలు, అభయ హస్తం డబ్బులు తదితర విషయాలపై ప్రతి మండల కేంద్రానికి వెళ్లి ఆ గ్రామాల మహిళలతో ఆ మండల కేంద్రంలో ధర్నాలు, రాస్తారోకోలు చేసి వారి సమస్య పరిష్కారం చేసిన వ్యక్తిగా మహిళల వద్ద మంచి గుర్తింపు ఉంది. కామారెడ్డి నియోజకవర్గంలోని మున్సిపల్ పరిధితోపాటు మండల కేంద్రాలు, గ్రామాలలో వివిధ కుల సంఘాలకు ప్రహరీ గోడలు, కమ్యూనిటీ భవనాలకు స్లాబులు, బోర్లు వారు అడిగిందే తడవుగా వారికి అందజేస్తూ వచ్చారు. దీంతో ఆయన గెలుపు సాధ్యమైంది.

కాటిపల్లి వెంకట రమణారెడ్డి కుటుంబ నేపథ్యం తండ్రి రాజిరెడ్డి. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆరోజుల్లోనే కామారెడ్డిని విద్యా కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థలాన్ని ఆయన సొంత స్థలంతో పాటు ఒక కమిటీని వేసుకొని కమిటీ ద్వారా ఇతర దాతల సహాయంతో 200 ఎకరాలకు పైగా ఆ కళాశాల పరం చేశారు. నేటికీ ఆ కమిటీలో కాటిపల్లి వెంకట రామారెడ్డి సభ్యులుగా కొనసాగుతున్నారు.

దోపిడీ నియంతృత విధానంపై మా వాదాన్ని వినిపించాం

నవతెలంగాణ-కామారెడ్డి

నేటి ఓటమి రేపటి గెలుపునకు పునాది అని, జీవితంలో గెలుపోటము లు సహజమని బిఎల్ఎఫ్ అభ్యర్థి సిరిగాధ సిద్దిరా ములు అన్నారు. తాను ఓడిపోయానని కుంగిపోకుండా రేపు ఎలా గెలవాలనే ఆలోచనతోనే ముందుకు వెళ్తాను. బహుజన వాదంతో, దోపిడీ నియంతృత్వ విధానంపై మా వాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలు దానిపై చర్చించే విధంగా కృషి చేశామని తెలిపారు.

వెనుకబడి.. విజయం సాధించి

- బోధన్ ఎమ్మెల్యేగా సుదర్శన్‌రెడ్డి గెలుపు
- ఉత్కంఠగా సాగిన ఓట్ల లెక్కింపు

అభ్యర్థి (పార్టీ) (రౌండ్‌ల వారీగా)	1వ	2వ	3వ	4వ	5వ	6వ	7వ	8వ	9వ	10వ	11వ	12వ	13వ	14వ	15వ	16వ	17వ	18వ	మొత్తం పోస్టల్ బ్యాలెట్‌తో సహా
ప్రొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి (కాంగ్రెస్)	4173	4879	4846	3725	2983	3057	2464	4204	3866	3623	3839	3681	4628	3849	2893	4068	4151	1504	66963
మహ్మద్ షకీల్ ఆమేర్ (బీఆర్ఎస్)	2852	3306	2979	6468	4146	4980	5706	2883	3404	3992	3193	2196	2772	2933	3422	2748	3110	2574	63901
వడ్డీమోహన్‌రెడ్డి (బీజేపీ)	2401	1108	1311	1193	1665	2959	889	2036	1379	2187	2410	2108	1881	2366	2261	1998	2426	656	33555

నవతెలంగాణ-బోధన్



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆదివారం వెలువడిన ఫలితాలలో బోధన్ ఎమ్మెల్యేగా మాజీ మంత్రి పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి విజయం సాధించారు. తన ప్రత్యర్థి అయిన బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే షకీల్ ఆమేర్‌పై 3062 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. జిల్లా కేంద్రంలో గల పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగింది. మొదటి రౌండ్ నుంచి ఐదో రౌండ్ వరకు కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి ముందంజలో కొనసాగారు. 6, 7, 8, 9, 15 రౌండ్‌లలో బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్ లీడ్‌లో ఉండగా చివరి 15 రౌండ్ నుంచి 18వ రౌండ్ వరకు కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి ముందంజలో దూసుకొచ్చారు. దాంతో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే షకీల్ ఆమేర్‌పై కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి 3062 ఓట్లతో విజయం సాధించారు.

ఆయన విజయ రహస్యమిదే..

బోధన్ శాసన సభ్యులుగా 4వ సారి ఎమ్మెల్యేగా విజయం సాధించిన పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి గతంలో ఆయన చేసిన అభివృద్ధి పనులు, ఆయన మంచితనమే ఆయనకు గెలిపించింది. ఈ ఎన్నికలు బోధన్ నియోజకవర్గంలో ఇరు పార్టీల నాయకులు ప్రతిష్ఠాత్మకంగా భావించారు. దాంతో పార్టీ అధినేతలు బోధన్ పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ బోధన్ పట్టణంలో నిర్వహించిన మహాసభలో పాల్గొనడం ఇందిరా గాంధీ మనుమడు అనే భావనతో జనం ఆయన మాటలను విశ్వసించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అభ్యర్థి విజయానికి కారకులయ్యారు. అలాగే మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి ప్రతిపక్షాలను విమర్శించకుండా తన మౌనమే తాను చేసిన అభివృద్ధి పనులే ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. అలాగే కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులే ప్రజల కళ్ళ ముందు ఉండడంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు.

కాంగ్రెస్ విజయంలో తూము దంపతుల కృషి..

బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న తూము పద్మావతి, కౌన్సిలర్ శరత్‌రెడ్డి దంపతులు ఎమ్మెల్యే షకీల్ అమీర్‌తో నెలకొన్న విభేదాల కారణంగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ అసెంబ్లీ ఎన్నికలలో వారు గ్రామ గ్రామాన తిరుగుతూ పార్టీ విజయానికి కృషి చేశారు. బీఆర్ఎస్ పార్టీపై ఉన్న వ్యతిరేకతను ఆసరాగా చేసుకుని ఎమ్మెల్యే షకీల్ ఆమెర్‌ను ఓడించడమే లక్ష్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశారు. ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ తీరు సైతం ప్రజలకు నచ్చకపోవడంతో ఈ ఎన్నికలలో ఆయనపై తీవ్ర వ్యతిరేకతకు కారణమైంది. అలాగే ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ చివరి రౌండ్ వరకు అత్యధికంగా ఓట్లను సాధించిన చివరిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుదర్శన్‌రెడ్డి చేతిలో పరాజయం పాలయ్యారు.

కాంగ్రెస్ సంబురాలు



నవతెలంగాణ-బోధన్/వర్ని/ఎడపల్లి/వర్ని

సాలూర, బోధన్ మండలాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీల నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో అల్లె రమేష్, సురేష్, బుద్దె లక్ష్మణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సుదర్శన్‌రెడ్డిని కలిసిన చందూర్ జడ్పీటీసి

వర్ని: బోధన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన సుదర్శన్‌రెడ్డిని చందూర్ మండల జడ్పీటీసీ, జడ్పీఫ్లోర్ లీడర్ అంబర్ సింగ్, మండల అధ్యక్షులు పోతరాజ్ శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. వారి గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి మంచి బలం ఏర్పడిందని ఆయనను శాలువాతో వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిలు యాదవ్, సాయిలు తదితరులున్నారు.

ఘన్‌పూర్‌లో..

రాష్ట్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు గెలుపొందటంతో పాటు సీఎం హోదా కైవసం చేసుకున్న సందర్భంగా చందూర్ మండలం ఘన్‌పూర్ గ్రామంలో నాయకులు టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచారు.

ఎడపల్లి: ఎమ్మెల్యేగా గెలుపొందిన పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డిని జిల్లా కేంద్రంలోని తన నివాసంలో పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జిల్లా నాయకులు బిల్లా రామ్మోహన్, మంగళ్‌పాడ్ మాజీ సర్పంచ్ చేపూర్ గంగాధర్ గౌడ్, యువనాయకులు రంజిత్ గౌడ్ తదితరులున్నారు.

నీలాలో సంబురాలు

రెంజల్: మండలంలోని నీలా గ్రామంలో మహిళా నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ గెలుపుతో సంబరాలు జరుపుకున్నారు.

సోనియా, రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం..

మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం సమీపంలో సోనియా గాంధీ, రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అలాగే మండల కేంద్రంలో బోధన్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పి.సుదర్శన్‌రెడ్డి గెలుపొందడంతో రెంజల్ కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సంబురాలు చేపట్టారు.

బాన్సువాడ వార్ వన్‌సైడ్

- గెలుపొందిన పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- అభివృద్ధి గెలిచింది.... మార్పు ఓడింది
- నియోజకవర్గంలో సంబరాలు

అభ్యర్థి (పార్టీ) (రౌండ్‌ల వారీగా)	1వ	2వ	3వ	4వ	5వ	6వ	7వ	8వ	9వ	10వ	11వ	12వ	13వ	14వ	15వ	16వ	17వ	18వ	19వ	మొత్తం పోస్టల్ బ్యాలెట్‌తో సహా
పోచారం శ్రీనివాస్‌రెడ్డి (బీఆర్ఎస్)	3344	4416	3764	3498	4476	3577	3527	4084	3897	4177	4301	4340	3281	4227	5012	4500	4555	4684	2034	76278
ఏనుగు రవీందర్‌రెడ్డి (కాంగ్రెస్)	2105	3311	2848	3070	2909	2226	2859	3567	3718	3127	3897	2524	3121	2823	1475	3071	1947	2277	1502	52814
యెండల లక్ష్మీనారాయణ (బీజేపీ)	1376	1424	1645	1199	1924	1864	2079	608	599	689	1097	1304	666	773	1373	983	2278	1163	290	23685

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ప్రజాబలం, ఓటర్ల ఆశీస్సులు ఉంటే ఎప్పుడు ఎన్నికలు వచ్చిన గెలుపు తమదే అంటూ బాన్సువాడ నియోజకవర్గంలో రుజువైంది. గత 35 ఏండ్లుగా ఎమ్మెల్యేగా గెలుపొందుతూ బాన్సువాడ ప్రజలకు సేవలు అందిస్తున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి 2023 జరిగిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో మరోసారి గెలుపొందారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో బాన్సువాడ నియోజకవర్గంలో కార్యకర్తలు ఓటర్లు సంబరాలు జరుపుకున్నారు. గత నెలరోజులుగా నియోజవర్గంలో హెూరాహెూరీగా సాగిన ఎన్నికల ప్రచారంలో ఈ ఎన్నికల్లో అభివృద్ధి, మార్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీపడ్డారు. బాన్సువాడ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి గెలిచిందని రాష్ట్రంలో మార్పు రావాలనే ప్రచారం ఓడిందని బీఆర్ఎస్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బాన్సువాడ నియోజకవర్గం లో లక్ష 96 వేల కోట్లు ఉండగా 81 శాతం ఓటింగ్ పోలైంది.



గెలుపొందినట్టు ధృవీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి

ఇందులో పోచారం శ్రీనివాస్‌రెడ్డికి 23 వేల మెజార్టీ వచ్చింది.

బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పరిగే శ్రీనివాస్‌రెడ్డి తన పేరులో పుట్టిన గ్రామం పోచారంను తన పేరుకు ముందు జోడించి పోచారం శ్రీనివాస్‌రెడ్డిగా పేరు పెట్టుకొని అందరికి ఆదర్శంగా నిలిచారు. 38 ఏండ్ల పాటు రాజకీయాల్లో ఉంటూ, పలు మంత్రి పదవులు పొంది, అధికారుల, ప్రజల మన్ననలు పొందారు.

కామరెడ్డి జిల్లా బాన్సువాడ ఎమ్మెల్యేగా గెలుపొందిన పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తెలుగు దేశం పార్టీ హయాంలో పంచాయతీరాజ్, గృహనిర్మాణం, గనుల శాఖ మంత్రిగా పనిచేశారు. తొలుత భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో ఉన్న పోచారం శ్రీనివాసరెడ్డి, 1984లో ఎన్‌టి రామారావు స్థాపించిన తెలుగు దేశం పార్టీలో చేరాడు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఆయన రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేశాడు. 27 ఏళ్ల పాటు తెలుగుదేశంలో ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో టిడిపి పార్టీ తెలంగాణపై అప్పటి తెలుగుదేశం పార్టీ నాయకత్వం ధోరణి నచ్చక పార్టీకి రాజీనామా చేసి తెలంగాణా రాష్ట్ర సమితిలో చేరారు. 2014 ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో గెలుపొంది కల్వకుంట్ల చంద్రశేఖం రావు క్యాబినెట్‌లో వ్యవసాయం, ఉద్యానవనాలు, పట్టుపరిశ్రమ, పశుసంవర్ధకం, మత్స్య, పాడిపరిశ్రమాభివృద్ధి, విత్తనాభివృద్ధి శాఖలు దక్కాయి. పోచారం తెలంగాణలో వ్యవసాయ పెట్టుబడి మద్దతు పథకం స్థితిగతులపై నియమించిన మంత్రివర్గ ఉపసంఘానికి అధ్యక్షునిగా వ్యవహరించాడు. 2019 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొంది రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా బాధ్యతలు చేపట్టారు అప్పటినుంచి 2023 వరకు శాసనసభ స్పీకర్‌గా ఉంటూ బాన్సువాడ నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శ నియోజవర్గంగా తీర్చిదిద్దారు. జరిగిన 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందారు.

పేరు : పరిగె శ్రీనివాస రెడ్డి(పోచారం)
తండ్రి పేరు : పరిగె రాజారెడ్డి
తల్లి : పాపమ్మ
భార్య : పరిగె పుష్పమ్మ
చదువు : ఇంజనీర్ (బీ ఈ)
పుట్టిన తేది : 10.02.1949
సంతానం : పరిగె రవీందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, అరుణ.
స్వగ్రామం : పోచారం (బాన్సువాడ మండలం)

జుక్కల్ పోరు హోరాహోరీ..

- 1152 స్వల్ప ఓట్ల మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ అభ్యర్థి తోట లక్ష్మీకాంతరావు



నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ సొంతమైంది. కాంగ్రెస్ అభ్యర్థి తోట లక్ష్మీకాంతరావు 1152 స్వల్ప ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గత 15 సంవత్సరాలుగా ముచ్చటగా మూడుసార్లు హ్యాట్రిక్ సాధిస్తూ విజయాల పరంపరలో కొనసాగుతూ వస్తున్న హనుమంతు షిండే గెలుపునకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట అడ్డుకట్ట వేశారు.

హోరాహోరీగా సాగిన ఎన్నికల లెక్కింపులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తాజా మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే 13 రౌండ్లు ఓట్ల లెక్కింపు అయ్యేవరకు ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై ఆధిక్యంలో కొనసాగారు. 14వ రౌండ్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓట్ల లెక్కింపులో ఆధిక్యం సాధిస్తూ చివరగా 1152 స్వల్ప ఓట్ల మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హనుమంతు షిండేపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటా లక్ష్మి కాంతారావు విజయం సాధించారు. ఈ సారి జరిగిన జుక్కల్ అసెంబ్లీ ఎన్నికల్లో త్రిముఖ పోటీ కొనసాగిందని జుక్కల్ ప్రజల్లో జోరుగా చర్చలు వినిపించాయి. గెలుపు ఎవరిదనేది చెప్పలేని పరిస్థితిలో ఓట్ల లెక్కింపు వరకు ప్రజలు బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మూడు పార్టీల్లో ఎవరు గెలుస్తారనేది అంచనా వెయ్యలేని పరిస్థితి నెలకొంది. కాగా ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొంది హనుమంతు షిండే గెలుపు పరంపరకు అడ్డుకట్ట వేశారు.

హనుమంతు షిండే 2009, 2014, 2018 మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందుతూ వచ్చారు. 2009 సంవత్సరంలో 34,124 ఓట్ల మెజార్టీతో గెలుపొందగా 2014 సంవత్సరంలో 35,507 మెజార్టీతో గెలుపొందారు. 2018లో సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో 35,626 ఓట్ల మెజారిటీతో గెలుపొందుతూ వచ్చారు. ఇలాంటి భారీ మెజార్టీతో గెలుపొందుతూ వస్తున్న హనుమంతు షిండేను జుక్కల్ ప్రజలు ఓడించి తోట లక్ష్మి కాంతారావుకు విజయం కట్టిబెట్టారు.

2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హనుమంతు షిండే 77,584 ఓట్లు సాధించారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన సౌధాగర్ గంగారాంకు 41,959 ఓట్లు వచ్చాయి. బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన అరుణ తారకు 2018లో 18,840 ఓట్లు వచ్చాయి. ఇక ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హనుమంతు షిండే 63,337 ఓట్లు సాధించగా.. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన తోటా లక్ష్మి కాంతారావు 64,489 ఓట్లు సాధించారు. బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన అరుణ తారకు 28,437 ఓట్లు సాధించారు. అయితే ఈసారి జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి ప్రజలు ఓట్లు వేస్తారనే ధీమాతో ప్రజల ముందుకు వెళ్లగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ముఖ్యంగా ఆడపడుచులకు ఆదరించే విధంగా సంక్షేమ పథకాలను ముందుకు తీసుకువస్తూ రాష్ట్రంలో మార్పు వస్తే బాగుంటుందని దాని పైన ప్రజల్లోకి వెళ్లారు.

జుక్కల్ నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికకు మొత్తం 17 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా పదిమంది వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు కాగా ఏడుగురు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో నిలబడ్డారు. 17 మంది పోటీ చేసిన ముగ్గురు మధ్యనే గెలుపోటములపై జుక్కల్ ప్రజలు ఓట్లు వేశారు. చివరికి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు స్వల్ప మెజారిటీని అందించారు.

జుక్కల్ నియోజకవర్గంలో పోటీ చేసిన అభ్యర్థులు..

బిజెపి అభ్యర్థి అరుణా తారకు 28,437, బీఎస్పీ ప్రజ్ఞా కుమార్‌కు 1809, కాంగ్రెస్ పార్టీ లక్ష్మీకాంతరావు 64,489, బీఆర్ఎస్ హనుమంత్ షిండేకు 63,337, బహుజన్ ముక్తి పార్టీ కాశీనాథ్‌కు 599, ఇండియా ప్రజాబంధు రాజుకు 162, బహుజన్ భారత్ పార్టీ బాబుకు 152, తెలంగాణ రాజ్యసమితి సాయిలుకు 187 ఓట్లు వచ్చాయి.

కాంగ్రెస్ నాయకుల సంబురాలు



నవతెలంగాణ- మద్నూర్/పిట్లం/నిజాంసాగర్

జుక్కల్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మీకాంతరావు గెలుపొందడంతో ఆ పార్టీ నాయకులు మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, కోడిచెర గ్రామ సర్పంచ్ సంతోష్ పటేల్ ఆధ్వర్యంలో సంబరాలు చేపట్టారు. అలాగే పిట్లం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు టపాసులు కాల్చి, సంబరాలు నిర్వహించారు. నిజాంసాగర్ మండలంలోని అన్ని గ్రామాలలో సంబురాలు చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

అభ్యర్థి (పార్టీ) (రౌండ్‌ల వారీగా)	1వ	2వ	3వ	4వ	5వ	6వ	7వ	8వ	9వ	10వ	11వ	12వ	13వ	14వ	15వ	16వ	17వ	18వ	19వ	పొ.బ్యా	మొత్తం
లక్ష్మీకాంతారావు (కాంగ్రెస్)	2242	3241	3417	3400	2455	2327	3402	2592	3852	4489	3810	2772	3935	5015	4007	4431	4155	3929	645	366	64489
హన్మంత్‌షిండే (బీఆర్ఎస్)	3143	2802	3472	3653	3609	3130	3254	3300	3979	3949	3505	3169	3519	3279	3316	3600	3675	4139	634	199	63237
అరుణతార (బీజేపీ)	2041	3063	1967	1281	1206	1790	1879	1005	2312	1822	1824	843	873	1331	1611	1177	1109	865	232	205	28437

గెలిచిన అభ్యర్థులు

1. సిర్పూర్
అభ్యర్థి : పాల్వాయి హరీష్‌బాబు
సమీప అభ్యర్థి : కోనేరు కోనప్ప
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 63043
మెజార్టీ : 3043

2. చెన్నూర్ (ఎస్సీ)
అభ్యర్థి : వివేక్ వెంకటస్వామి
సమీప అభ్యర్థి : బాల్క సుమన్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 87541
మెజార్టీ : 37515

3. బెల్లంపల్లి (ఎస్సీ)
అభ్యర్థి : గడ్డం వినోద్
సమీప అభ్యర్థి : దుర్గం చిన్నయ్య
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 82217
మెజార్టీ : 36878

4. మంచిర్యాల
అభ్యర్థి : ప్రేమ్‌సాగర్‌రావు
సమీప అభ్యర్థి : రఘునాథ్‌రావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 105486
మెజార్టీ : 66116

5. ఆసిఫాబాద్ (ఎస్టీ)
అభ్యర్థి : కోవలక్ష్మీ
సమీప అభ్యర్థి : శ్యాంనాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 82,951
మెజార్టీ : 22832

6. ఖానాపూర్ (ఎస్టీ)
అభ్యర్థి : వెడ్మ బొజ్జు
సమీప అభ్యర్థి : జాన్సన్ నాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 53921
మెజార్టీ : 4289

7. ఆదిలాబాద్
అభ్యర్థి : పాయల్ శంకర్
సమీప అభ్యర్థి : జోగు రామన్న
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66468
మెజార్టీ : 6147

8. బోథ్ (ఎస్టీ)
అభ్యర్థి : అనిల్ జాదవ్
సమీప అభ్యర్థి : సోయం బాపురావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 76297
మెజార్టీ : 23023

9. నిర్మల్
అభ్యర్థి : ఏలేటి మహేశ్వర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ఇంద్రకరణ్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 106400
మెజార్టీ : 50,703

10. ముధోల్
అభ్యర్థి : రామారావు పటేల్
సమీప అభ్యర్థి : విఠల్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 97501
మెజార్టీ : 15489

11. ఆర్మూర్
అభ్యర్థి : పైడి రాకేశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి : పొద్దుటూరి వినయ్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,658
మెజార్టీ : 29,669

12. బోధన్
అభ్యర్థి : పి.సుదర్శన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : షకీల్ ఆమేర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66,963
మెజార్టీ : 3,062

13. జుక్కల్ (ఎస్సీ)
అభ్యర్థి : తోట లక్ష్మికాంతారావు
సమీప అభ్యర్థి : హన్మంత్‌షిండే
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 64,489
మెజార్టీ : 1,152

14. బాన్సువాడ
అభ్యర్థి : పోచారం శ్రీనివాస్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ఏనుగు రవీందర్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 76,278
మెజార్టీ : 23,464

15. ఎల్లారెడ్డి
అభ్యర్థి : మదన్‌మోహన్‌రావు
సమీప అభ్యర్థి : జాజాల సురేందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 86,989
మెజార్టీ : 24,001

16. కామారెడ్డి
అభ్యర్థి : వెంకటరమణారెడ్డి
సమీప అభ్యర్థి : కేసీఆర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66,652
మెజార్టీ : 6,741

17. నిజామాబాద్ (అర్బన్)
అభ్యర్థి : ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త
సమీప అభ్యర్థి : షబ్బీర్‌అలీ
పోలైన ఓట్లు : 1,84,332
వచ్చిన ఓట్లు : 75,240
మెజార్టీ : 15,387

18. నిజామాబాద్ (రూరల్)
అభ్యర్థి : రేకులపల్లి భూపతిరెడ్డి
సమీప అభ్యర్థి : బాజిరెడ్డి గోవర్ధన్
పోలైన ఓట్లు : 1,95,018
వచ్చిన ఓట్లు : 78,378
మెజార్టీ : 21,963

19. బాల్‌కొండ
అభ్యర్థి : వేముల ప్రశాంత్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ముత్యాల సునీల్‌కుమార్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 70,417
మెజార్టీ : 4,553

20. కోరట్ల
అభ్యర్థి : డాక్టర్ కే.సంజయ్
సమీప అభ్యర్థి : ధర్మపురి అర్వింద్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,115
మెజార్టీ : 10,305

21. జగిత్యాల్
అభ్యర్థి : డాక్టర్.సంజయ్
సమీప అభ్యర్థి : టీ.జీవన్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 70,243
మెజార్టీ : 15,822

22. ధర్మపురి (ఎస్సీ)
అభ్యర్థి : అడ్లూరిలక్ష్మణ్‌కుమార్
సమీప అభ్యర్థి : కొప్పుల ఈశ్వర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 91,393
మెజార్టీ : 22,039

23. రామగుండం
అభ్యర్థి : మక్కాన్‌సింగ్‌ఠాకూర్
సమీప అభ్యర్థి : కోరుకంటి చందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 92,227
మెజార్టీ : 56,794

24.మంథని
అభ్యర్థి : దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
సమీప అభ్యర్థి : పుట్టమధు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,03,822
మెజార్టీ : 31,380

25. పెద్దపల్లె
అభ్యర్థి : విజయరమణరావు
సమీప అభ్యర్థి : దాసరి మనోహర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,18,888
మెజార్టీ : 55,108

26. కరీంనగర్
అభ్యర్థి : గంగుల కమలాకర్
సమీప అభ్యర్థి : బండిసంజయ్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 90,438
మెజార్టీ : 3,169

27. చొప్పదండి (ఎస్సీ)
అభ్యర్థి : మేడిపల్లి సత్యం
సమీప అభ్యర్థి : సుంకెరవిశంకర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 90,395
మెజార్టీ : 37,439

28. వేములవాడ
అభ్యర్థి : ఆదిశ్రీనివాస్
సమీప అభ్యర్థి : లక్ష్మినర్సింహరావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 71,451
మెజార్టీ : 14,581

29. సిరిసిల్లా
అభ్యర్థి : కేటీఆర్
సమీప అభ్యర్థి : కేకే మహేందర్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 89,244
మెజార్టీ : 29,687

30. మాన్‌కొండూరు
అభ్యర్థి : కే.సత్యనారాయణ
సమీప అభ్యర్థి : రసమయిబాలకిషన్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 96,773
మెజార్టీ : 32,365

31. హుజురాబాద్
అభ్యర్థి : పాడికౌశిక్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ఈటెల రాజేందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 80,333
మెజార్టీ : 16,873

32. హుస్నాబాద్
అభ్యర్థి : పొన్నంప్రభాకర్
సమీప అభ్యర్థి : ఒడితెల సతీష్‌బాబు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,00,955
మెజార్టీ : 19,344

33. సిద్దిపేట
అభ్యర్థి : టి.హరీశ్‌రావు
సమీప అభ్యర్థి : పూజల హరికృష్ణ
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,04,109
మెజార్టీ : 81,620

34. మెదక్
అభ్యర్థి : మైనంపల్లి రోహిత్‌రావు
సమీప అభ్యర్థి : పద్మాదేవేందర్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 87,126
మెజార్టీ : 10,157

35. నారాయణఖేడ్
అభ్యర్థి : పట్లొళ్ల సంజీవరెడ్డి
సమీప అభ్యర్థి : మహారెడ్డి భూపాల్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 90,281
మెజార్టీ : 5,766

36. అంధోల్ (ఎస్సీ)
అభ్యర్థి : దామోదర రాజనర్సింహ
సమీప అభ్యర్థి : చంటి క్రాంతి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,14,147
మెజార్టీ : 28,193

37. నర్సాపూర్
అభ్యర్థి : వి.సునీతారెడ్డి
సమీప అభ్యర్థి : ఆవుల రాజిరెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 88,410
మెజార్టీ : 8,855

38. జహీరాబాద్ ఎస్సీ
అభ్యర్థి : కె.మాణిక్యరావు
సమీప అభ్యర్థి : ఏ.చంద్రశేఖర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 96,913
మెజార్టీ : 13,310

39. సంగారెడ్డి
అభ్యర్థి : చింత ప్రభాకర్
సమీప అభ్యర్థి : జయప్రకాశ్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 82,614
మెజార్టీ : 9,297

40. పటాన్‌చెరు
అభ్యర్థి : గూడెం మహిపాల్‌రెడ్డి
సమీప అభ్యర్థి : కాటా శ్రీనివాస్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,05,387
మెజార్టీ : 7,091

41. దుబ్బాక
అభ్యర్థి : కొత్త ప్రభాకర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : రఘునందన్‌రావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 97,451
మెజార్టీ : 53,707

42. గజ్వేల్
అభ్యర్థి : కేసీఆర్
సమీప అభ్యర్థి : ఈటెల రాజేందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,11,244
మెజార్టీ : 45,283

43. మేడ్చెల్
అభ్యర్థి : మల్లారెడ్డి
సమీప అభ్యర్థి : వజ్రేష్ యాదవ్
పోలైన ఓట్లు : 6,37,838
వచ్చిన ఓట్లు : 1,86,017
మెజార్టీ : 33,419

44. మల్కాజిగిరి
అభ్యర్థి : మర్రి రాజశేఖరరెడ్డి
సమీప అభ్యర్థి : మైనంపల్లి హనమంతురావు
పోలైన ఓట్లు : 4,88,807
వచ్చిన ఓట్లు : 1,25,049
మెజార్టీ : 49,530

45. కుత్బుల్లాపూర్
అభ్యర్థి : కేపీ వివేకానందా
సమీప అభ్యర్థి : కూన శ్రీశైలం గౌడ్
పోలైన ఓట్లు : 6,99,042
వచ్చిన ఓట్లు : 1,87,999
మెజార్టీ : 85,576

46. కూకట్‌పల్లి
అభ్యర్థి : మాధవరం కృష్ణారావు
సమీప అభ్యర్థి : బండి రమేష్
పోలైన ఓట్లు : 4,64,807
వచ్చిన ఓట్లు : 1,35,635
మెజార్టీ : 70,387

47. ఉప్పల్
అభ్యర్థి : బండారి లక్ష్మారెడ్డి
సమీప అభ్యర్థి : ఎం.పరమేశ్వరరెడ్డి
పోలైన ఓట్లు : 5,29,396
వచ్చిన ఓట్లు :
మెజార్టీ : 49,030

48. ఇబ్రహీంపట్నం
అభ్యర్థి : మల్‌రెడ్డి రంగారెడ్డి
సమీప అభ్యర్థి : మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 2,45,459
వచ్చిన ఓట్లు : 1,25,819
మెజార్టీ : 40,145

49. ఎల్‌బీ నగర్
అభ్యర్థి : డి.సుధీర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : సామ రంగారెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,11,380
మెజార్టీ : 22,305

50. మహేశ్వరం
అభ్యర్థి : సబితా ఇంద్రారెడ్డి
సమీప అభ్యర్థి : శ్రీరాములు
పోలైన ఓట్లు : 3,02,762
వచ్చిన ఓట్లు : 99,391
మెజార్టీ : 26,158

51. రాజేంద్రనగర్
అభ్యర్థి : ప్రకాశ్‌గౌడ్
సమీప అభ్యర్థి : తోకల శ్రీనివాస్‌రెడ్డి
పోలైన ఓట్లు : 3,24,917
వచ్చిన ఓట్లు : 1,21,283
మెజార్టీ : 32,305

52. శేర్‌లింగంపల్లి
అభ్యర్థి : అరెకపూడి గాంధీ
సమీప అభ్యర్థి : జగదీశ్వర్‌గౌడ్
పోలైన ఓట్లు : 3,57,074
వచ్చిన ఓట్లు : 1,56,577
మెజార్టీ : 46,647

53. చేవెళ్ల (ఎస్సీ)
అభ్యర్థి : కాలే యాదయ్య
సమీప అభ్యర్థి : భీం భారత్
పోలైన ఓట్లు : 1,94,343
వచ్చిన ఓట్లు : 75,483
మెజార్టీ : 502

54. పరిగి
అభ్యర్థి : రామ్మోహన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : మహేశ్‌రెడ్డి
పోలైన ఓట్లు : 2,01,468
వచ్చిన ఓట్లు : 98,536
మెజార్టీ : 24,022

55. వికారాబాద్ (ఎస్సీ)
అభ్యర్థి : ప్రసాద్‌కుమార్
సమీప అభ్యర్థి : మెతుకు ఆనంద్
పోలైన ఓట్లు : 1,74,296
వచ్చిన ఓట్లు : 86,478
మెజార్టీ : 12,672

56. తాండూర్
అభ్యర్థి : మనోహర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : పైలెట్ రోహిత్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,73,754
వచ్చిన ఓట్లు : 84,662
మెజార్టీ : 6,543

57. ముషీరాబాద్
అభ్యర్థి : ముఠాగోపాల్
సమీప అభ్యర్థి : అంజన్‌కుమార్ యాదవ్
పోలైన ఓట్లు : 1,53,252
వచ్చిన ఓట్లు : 75,207
మెజార్టీ : 37,797

58. మలక్‌పేట్
అభ్యర్థి : అహ్మద్ మీన్ అబ్దుల్ బలాలా
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 6,37,838
వచ్చిన ఓట్లు : 1,86,017
మెజార్టీ : 33,419

59. అంబర్‌పేట్
అభ్యర్థి : కాలేరు వెంకటేశ్
సమీప అభ్యర్థి : కృష్ణయాదవ్
పోలైన ఓట్లు : 1,45,171
వచ్చిన ఓట్లు : 74,416
మెజార్టీ : 24,537

60. ఖైరతాబాద్
అభ్యర్థి : దానం నాగేందర్
సమీప అభ్యర్థి : విజయారెడ్డి
పోలైన ఓట్లు : 1,53,730
వచ్చిన ఓట్లు : 67,368
మెజార్టీ : 22,104

61.జూబ్లీహిల్స్
అభ్యర్థి : మాగంటి గోపినాథ్
సమీప అభ్యర్థి : మహమ్మద్ అజహరుద్దీన్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 80328
మెజార్టీ : 17,300

62.సనత్‌నగర్
అభ్యర్థి : తలసాని శ్రీనివాస్‌యాదవ్
సమీప అభ్యర్థి : మర్రి శశిధర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,28,263
వచ్చిన ఓట్లు : 72,557
మెజార్టీ : 41,827

63. నాంపల్లి
అభ్యర్థి : మహ్మద్ మజిద్ హుస్సేన్
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 4,88,807
వచ్చిన ఓట్లు : 1,25,049
మెజార్టీ : 49,530

64. కార్వాన్
అభ్యర్థి : కేసీర్ మోహిద్దిన్
సమీప అభ్యర్థి : అమర్‌సింగ్
పోలైన ఓట్లు : 1,75,865
వచ్చిన ఓట్లు : 83,388
మెజార్టీ : 83,388

65. గోషామాల్
అభ్యర్థి : రాజాసింగ్
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 5,29,396
వచ్చిన ఓట్లు :
మెజార్టీ : 49,030

66. చార్మినార్
అభ్యర్థి : మిర్ జుల్ఫికర్ అలీ
సమీప అభ్యర్థి : మేఘరాణి అగర్వాల్
పోలైన ఓట్లు : 226117
వచ్చిన ఓట్లు : 89451
మెజార్టీ : 67025

67. చంద్రాయన్‌గుట్ట
అభ్యర్థి : అక్బరుద్దీన్ ఓవైసీ
సమీప అభ్యర్థి : సీతారామ్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,53,771
వచ్చిన ఓట్లు : 99776
మెజార్టీ : 81663

68. యాకుత్‌పుర
అభ్యర్థి : జాఫర్ హుస్సేన్
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 316666
వచ్చిన ఓట్లు : 36174
మెజార్టీ : 2130

69. బహదూర్‌పుర
అభ్యర్థి : మహ్మద్ ముబీన్
సమీప అభ్యర్థి : ఇనాయత్ అలీ
పోలైన ఓట్లు : 1,42,446
వచ్చిన ఓట్లు : 89,451
మెజార్టీ : 67,025

70. సికింద్రాబాద్
అభ్యర్థి : పద్మారావు
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 2,62,517
వచ్చిన ఓట్లు : 78,223
మెజార్టీ : 45,240

71 సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్సీ)
అభ్యర్థి : లాస్య నందిత
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 1,24,064
వచ్చిన ఓట్లు : 58 911
మెజార్టీ : 17,164

72. కొడంగల్
అభ్యర్థి : రేవంత్‌రెడ్డి
సమీప అభ్యర్థి : నరేందర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,93,940
వచ్చిన ఓట్లు : 1,07,429
మెజార్టీ : 32,532

73. నారాయణపేట్
అభ్యర్థి : పర్ణికారెడ్డి
సమీప అభ్యర్థి : రాజేందర్ రెడ్డి
పోలైన ఓట్లు : 1,81,708
వచ్చిన ఓట్లు : 84,005
మెజార్టీ : 7,950

74. మహబూబ్‌నగర్
అభ్యర్థి : శ్రీనివాస్ రెడ్డి
సమీప అభ్యర్థి : లక్ష్మారెడ్డి
పోలైన ఓట్లు : 178,069
వచ్చిన ఓట్లు : 87,227
మెజార్టీ : 18,738

75. జడ్చర్ల
అభ్యర్థి : అనిరుధ్‌రెడ్డి
సమీప అభ్యర్థి : లక్ష్మారెడ్డి
పోలైన ఓట్లు : 1,79,652
వచ్చిన ఓట్లు : 89,826
మెజార్టీ : 18,000

76. దేవరకద్ర
అభ్యర్థి : మధుసుధన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : వెంకటేశ్వర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 194,543
వచ్చిన ఓట్లు : 97,271
మెజార్టీ : 500

77. మక్తల్ (కాంగ్రెస్)
అభ్యర్థి : శ్రీహరి
సమీప అభ్యర్థి : చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 178,069
వచ్చిన ఓట్లు : 74,914
మెజార్టీ : 17,525

78. వనపర్తి
అభ్యర్థి : మేఘారెడ్డి
సమీప అభ్యర్థి : నిరంజన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 2,10,739
వచ్చిన ఓట్లు : 1,05,459
మెజార్టీ : 24,200

79. గద్వాల్
అభ్యర్థి : కృష్ణమోహన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : సరిత
పోలైన ఓట్లు : 2,13,283
వచ్చిన ఓట్లు : 93,720
మెజార్టీ : 7,631

80. అలంపూర్ (ఎస్సీ)
అభ్యర్థి : విజెయుడు
సమీప అభ్యర్థి : సంపత్ కుమార్
పోలైన ఓట్లు : 1,96,307
వచ్చిన ఓట్లు : 1,06,660
మెజార్టీ : 27,173

81. నాగర్‌కర్నూల్
అభ్యర్థి : రాజేష్ రెడ్డి
సమీప అభ్యర్థి : మర్రి జనార్ధన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,83,098
వచ్చిన ఓట్లు : 86,479
మెజార్టీ : 5431

82. అచ్చంపేట్ (ఎస్సీ)
అభ్యర్థి : వంశీకృష్ణ
సమీప అభ్యర్థి : బాలరాజ్
పోలైన ఓట్లు : 1,93,765
వచ్చిన ఓట్లు : 1,15,337
మెజార్టీ : 49,676

83. కల్వకుర్తి
అభ్యర్థి : కసిరెడ్డి నారాయణరెడ్డి
సమీప అభ్యర్థి : తల్లోజు ఆచారి
పోలైన ఓట్లు : 2,01,285
వచ్చిన ఓట్లు : 75,508
మెజార్టీ : 5,089

84. షాద్‌నగర్
అభ్యర్థి : వీర్లపల్లి శంకర్
సమీప అభ్యర్థి : అంజయ్యయాదవ్
పోలైన ఓట్లు : 1,94,017
వచ్చిన ఓట్లు : 76,947
మెజార్టీ : 6,562

85. కొల్లాపూర్ (కాంగ్రెస్)

అభ్యర్థి : జూపల్లి కృష్ణారెడ్డి
సమీప అభ్యర్థి: హర్షవర్ధన్ రెడ్డి
పోలైన ఓట్లు : 1,90,669
వచ్చిన ఓట్లు : 91,853
మెజార్టీ : 28,981

86. దేవరకొండ (ఎస్టీ)(కాంగ్రెస్)

అభ్యర్థి : బాలునాయక్
సమీప అభ్యర్థి: రవీంద్రకుమార్
పోలైన ఓట్లు : 213881
వచ్చిన ఓట్లు : 111344
మెజార్టీ : 30021

87. నాగార్జునసాగర్ (కాంగ్రెస్)

అభ్యర్థి : జయవీర్‌రెడ్డి
సమీప అభ్యర్థి: నోముల భగత్
పోలైన ఓట్లు : 202,210
వచ్చిన ఓట్లు :1,19,831
మెజార్టీ : 45849

88. మిర్యాలగూడ(కాంగ్రెస్)

అభ్యర్థి :బత్తుల లక్ష్మారెడ్డి
సమీప అభ్యర్థి: నల్లమోతు భాస్కరరావు
పోలైన ఓట్లు : 1,91,235
వచ్చిన ఓట్లు : 1.11963
మెజార్టీ : 48684

89. హుజూర్‌నగర్ (కాంగ్రెస్)

అభ్యర్థి : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
సమీప అభ్యర్థి: శానంపూడి సైదిరెడ్డి
పోలైన ఓట్లు : 213702
వచ్చిన ఓట్లు : 116707
మెజార్టీ : 44888

90. కోదాడ (కాంగ్రెస్)

అభ్యర్థి : ఉత్తమ్ పద్మావతి
సమీప అభ్యర్థి: బొల్లం మల్లయ్యయాదవ్
పోలైన ఓట్లు : 206377
వచ్చిన ఓట్లు : 125783
మెజార్టీ : 58679

91.సూర్యాపేట్ (బీఆర్ఎస్)

అభ్యర్థి : జగదీశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి: దామోదర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 230564
వచ్చిన ఓట్లు :75136
మెజార్టీ :4605

92. నల్లగొండ (కాంగ్రెస్)

అభ్యర్థి : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
సమీప అభ్యర్థి: కంచర్ల భూపాల్‌రెడ్డి
పోలైన ఓట్లు :204137
వచ్చిన ఓట్లు : 107405
మెజార్టీ :54332

93. మునుగోడు (కాంగ్రెస్)

అభ్యర్థి :కె. రాజగోపాల్‌రెడ్డి
సమీప అభ్యర్థి:కె. ప్రభాకర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 231197
వచ్చిన ఓట్లు : 118781
మెజార్టీ : 40138

94. భువనగిరి (కాంగ్రెస్)

అభ్యర్థి : కంభం అనిల్‌కుమార్‌రెడ్డి
సమీప అభ్యర్థి: పైళ్ల శేఖర్‌రెడ్డి
పోలైన ఓట్లు :196077
వచ్చిన ఓట్లు : 102744
మెజార్టీ : 26,202

95.నకిరేకల్ (కాంగ్రెస్)

అభ్యర్థి :వేములవీరేశం
సమీప అభ్యర్థి:చిరుమర్తి లింగయ్య
పోలైన ఓట్లు : 201747
వచ్చిన ఓట్లు :1,32,185
మెజార్టీ : 67,849

96. తుంగతుర్తి (ఎస్సీ)(కాంగ్రెస్)

అభ్యర్థి : మందుల సామేల్
సమీప అభ్యర్థి: గాదరి కిశోర్‌కుమార్
పోలైన ఓట్లు : 225237
వచ్చిన ఓట్లు : 129535
మెజార్టీ : 50194

97. ఆలేర్ (కాంగ్రెస్)

అభ్యర్థి :బీర్ల అయిలయ్య
సమీప అభ్యర్థి: గొంగిడిసునీత
పోలైన ఓట్లు : 212102
వచ్చిన ఓట్లు : 122140
మెజార్టీ : 49636

98. జనగాం

అభ్యర్థి : రాజేశ్వర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ప్రతాప్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 98,975
మెజార్టీ : 15,783

99. ఘన్‌పూర్ స్టేషన్ (ఎస్సీ)

అభ్యర్థి : కడియం శ్రీహరి
సమీప అభ్యర్థి : ఇందిర
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,01,696
మెజార్టీ : 7779

100. పాలకుర్తి

అభ్యర్థి : యశస్వినీరెడ్డి
సమీప అభ్యర్థి : దయాకర్‌రావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,24,234
మెజార్టీ : 47,149

101 డోర్నకల్ (ఎస్టీ)

అభ్యర్థి : రామచంద్రునాయక్
సమీప అభ్యర్థి : రెడ్యానాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,15,587
మెజార్టీ : 53,131

102. మహబూబాబాద్ (ఎస్టీ)

అభ్యర్థి : మురళీనాయక్
సమీప అభ్యర్థి : శంకర్‌నాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,16,644
మెజార్టీ : 50,172

103. నర్సంపేట్

అభ్యర్థి : మాధవరెడ్డి
సమీప అభ్యర్థి : సుదర్శన్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,04,185
మెజార్టీ : 1,4185

104. పర్కాల

అభ్యర్థి : ప్రకాశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ధర్మారెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,573
మెజార్టీ : 7,941

105. వరంగల్ పశ్చిమ

అభ్యర్థి : కొండా సురేఖ
సమీప అభ్యర్థి : ప్రదీప్‌కుమార్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66,725
మెజార్టీ : 15,040

106. వరంగల్ తూర్పు

అభ్యర్థి : రాజేందర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : వినయ్‌భాస్కర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,648
మెజార్టీ :15,337

107. వర్ధన్నపేట్ (ఎస్సీ)

అభ్యర్థి : నాగరాజు
సమీప అభ్యర్థి : అరూరి రమేశ్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,06,696
మెజార్టీ : 19458

108. భూపాలపల్లి

అభ్యర్థి : సత్యనారాయణరావు
సమీప అభ్యర్థి : వెంకటరమణారెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,23,116
మెజార్టీ : 52,699

109.ములుగు (ఎస్టీ)

అభ్యర్థి : సీతక్క
సమీప అభ్యర్థి : నాగజ్యోతి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,02,267
మెజార్టీ : 33,700

110. పినపాక (ఎస్టీ)

అభ్యర్థి : వెంకటేశ్వర్లు
సమీప అభ్యర్థి : కాంతారావు
పోలైన ఓట్లు : 158978
వచ్చిన ఓట్లు : 90510
మెజార్టీ : 34506

111. ఇల్లందు (ఎస్టీ)

అభ్యర్థి : కోరం కనకయ్య
సమీప అభ్యర్థి : బానోత్ హరిప్రియ
పోలైన ఓట్లు : 1,74,904
వచ్చిన ఓట్లు : 1,06,734
మెజార్టీ : 55,718

112. ఖమ్మం

అభ్యర్థి : టీ.నాగేశ్వరరావు
సమీప అభ్యర్థి : అజయ్‌కుమార్
పోలైన ఓట్లు : 23,6224
వచ్చిన ఓట్లు : 1,36,061
మెజార్టీ : 49,381

113. పాలేరు

అభ్యర్థి : పి. శ్రీనివాసరెడ్డి
సమీప అభ్యర్థి : ఉపేందర్ రెడ్డి
పోలైన ఓట్లు : 2,15,969
వచ్చిన ఓట్లు : 12,7820
మెజార్టీ : 56,650

114. మధిర (ఎస్సీ)


అభ్యర్థి : భట్టి విక్రమార్క
సమీప అభ్యర్థి : లింగాల కమల్‌రాజ్
పోలైన ఓట్లు : 1,96,419
వచ్చిన ఓట్లు : 1,08,970
మెజార్టీ : 35,452

115. వైరా (ఎస్టీ)

అభ్యర్థి : రాందాస్ నాయక్
సమీప అభ్యర్థి : మదన్‌లాల్
పోలైన ఓట్లు : 1,69,457
వచ్చిన ఓట్లు : 93,913
మెజార్టీ : 33,050

116.సత్తుపల్లి (ఎస్సీ)

అభ్యర్థి : మట్టా రాగమయి
సమీప అభ్యర్థి : వెంకటవీరయ్య
పోలైన ఓట్లు : 2,12,605
వచ్చిన ఓట్లు : 1,09,449
మెజార్టీ : 18,475


117. కొత్తగూడెం

అభ్యర్థి : సాంబశివరావు
సమీప అభ్యర్థి : జలగం వెంకట్రావ్
పోలైన ఓట్లు : 18,6347
వచ్చిన ఓట్లు : 79,155
మెజార్టీ : 26,184

118. అశ్వరావ్‌పేట (ఎస్టీ)

అభ్యర్థి : ఆదినారాయణ
సమీప అభ్యర్థి : మెచ్చా నాగేశ్వరరావు
పోలైన ఓట్లు : 1,35,497
వచ్చిన ఓట్లు : 74,420
మెజార్టీ : 28,457

119. భద్రాచలం (ఎస్టీ)

అభ్యర్థి : తెల్లం వెంకట్రావు
సమీప అభ్యర్థి : వీరయ్య
పోలైన ఓట్లు : 1,17,447
వచ్చిన ఓట్లు : 52,912
మెజార్టీ : 5,755



బీఆర్ఎస్‌కు నిరుద్యోగుల వాత

ఎన్నికల్లో హామీ ఇచ్చినా అమలు కాని 'భృతి'

- ఉద్యోగాల భర్తీని పట్టించుకోని ప్రభుత్వం
- టీఎస్‌పీఎస్సీ తీరుపై అసంతృప్తి
- ప్రశ్నాపత్రాల లీకేజీతో ఇబ్బందులు
- కాంగ్రెస్‌వైపు మొగ్గిన యువత

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

'ఒక్కొక్కరికీ నెలకు రూ.3,016 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తాం.'అంటూ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. ఆ పార్టీ మ్యానిఫెస్టోలోనూ ప్రకటించారు. ఎన్నికల్లో మామీ ఇచ్చినా ఐదేండ్లలోనూ నిరుద్యోగ భృతిని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదు. దీంతో నిరుద్యోగుల్లో ఈ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. అయితే ఈ ఎన్నికల సందర్భంగానైనా నిరుద్యోగుల కోసం బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఏదో ఒక హామీ ఇస్తారని ఆశించారు. కానీ అందులోనూ వారి ఊసే ఎత్తలేదు. నిరుద్యోగులు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలనే ప్రస్తావించలేదు. దీంతో బీఆర్ఎస్ తీరు పట్ల నిరుద్యోగులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మోసం చేసిందన్న అభిప్రాయానికి వచ్చారు. అదును కోసం ఎదురుచూసిన నిరుద్యోగులు ఈ ఎన్నికల్లో ప్రతీకారం తీర్చుకున్నారు. కాంగ్రెస్‌కు అండగా నిలిచి బీఆర్ఎస్‌ను ఓడించడంలో కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ గెలిచిన అన్ని నియోజకవర్గాల్లోనూ ఇది స్పష్టంగా కనిపించింది. బీఆర్ఎస్‌ను ఓడించాలంటూ ఓయూ జేఏసీ నేతలు, యువజన సంఘాలు గ్రామగ్రామాన తిరిగి ప్రచారం చేశాయి. జాగో తెలంగాణ పేరుతో నిరుద్యోగ చైతన్య బస్సుయాత్రను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. బీఆర్ఎస్ ఇచ్చే డబ్బు, మద్యానికి ఓటు వేస్తే తమ జీవితాలు ఆగమవుతున్నాయని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఇది ప్రజలను ఆలోచింపచేసింది. అందుకే అటు నిరుద్యోగులు, ఇటు ఉద్యోగులు, సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజలు సైతం బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌కు ఓటేశారు. అందుకే అధికార పార్టీ ఓటమిని చవిచూసింది.


(ఫైల్)

కొలువులు రాక మానసిక వేదన

నీళ్లు, నిధులు, నియామకాలు అన్న నినాదం పేరుతో తెలంగాణ ఉద్యమం సాగింది. ప్రత్యేక రాష్ట్రం వస్తే అందరికీ ఉద్యోగాలు వస్తాయని యువకులు ఆ ఉద్యమంల్లో పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎంతో మంది ఆత్మబలిదానాలు చేశారు. తెలంగాణ వచ్చినా బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయమే తెలంగాణలోనూ జరిగిందన్న అభిప్రాయానికి నిరుద్యోగులొచ్చారు. ఇంకోవైపు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) వ్యవహరించిన తీరు నిరుద్యోగుల్లో ఆగ్రహానికి కారణంగా ఉన్నది. ప్రశ్నాపత్రాల లీకేజీ, రాతపరీక్షలు రద్దు కావడం, వాయిదా పడడం వంటి కారణాలతో నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా మొదటిసారి, హైకోర్టు ఆదేశాలతో రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ రాతపరీక్షలు వాయిదా పడ్డాయి. గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలను కూడా టీఎస్‌పీఎస్సీ, ఎన్నికల కారణంగా డీఎస్సీ రాతపరీక్షలను విద్యాశాఖ వాయిదా వేశాయి. దీంతో జీవితాలు నాశనమయ్యాయన్న అభిప్రాయానికి నిరుద్యోగులు బలంగా వచ్చారు. ఒకవైపు విలువైన సమయం, ఇంకోవైపు డబ్బు వృధా అయ్యాయన్న మానసిక ఆవేదనకు వచ్చారు. ఎన్నికల్లో నిరుద్యోగుల అంశం కీలకంగా పనిచేసింది. అధికారంలోకి వస్తే టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తామంటూ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు 1.60 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని ప్రకటించారు. ఇంకోవైపు పరీక్షలు వాయిదా పడడంతో మనస్థాపానికి గురైన ప్రవళిక ఆత్మహత్య సంచలనమైంది. ప్రేమకారణంతోనే ఆత్మహత్యకు పాల్పడిందనీ, గ్రూప్స్ పరీక్షలకు దరఖాస్తు చేయలేదంటూ మంత్రి కేటీఆర్ ప్రకటించి అభాసుపాలయ్యారు. ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తామని హామీ ఇచ్చింది. అందుకే నిరుద్యోగులు ఎక్కువ మంది కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ గెలుపులో కీలక భూమిక పోషించారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు 44,646 ఓట్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజక వర్గం నుంచి పోటీచేసిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు విషయం తెలిసిందే.ఆయనకు 44,646 ఓట్లు వచ్చాయి. రాష్ట్రంలో బీఎస్పీ అభ్యర్థులకు మొత్తం 3,21,048(1.37 శాతం) ఓట్లు రావటం విశేషం. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తన ప్రచారానికి ఎన్ని ఆటంకాలు సృష్టించినా..బహుజన వాదాన్ని ప్రజల్లోకి తీసుకుపోవటం వల్లనే ఆ మాత్రం ఓట్లు వచ్చాయని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.మరో పక్క డబ్బు, మద్యంతోపాటు ప్రభుత్వ యంత్రాంగం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కదిలికలపై కేంద్రీకరించి స్వేచ్ఛగా ప్రజలను కలవకుండా చేశారని వారు ఆరోపిస్తున్నారు.

8 స్థానాల్లో బీజేపీ గెలుపు

- 68 నియోజకవర్గాల్లో డిపాజిట్ గల్లంతు
- ప్రభావం చూపని జనసేన..ఆదరించని సెటిలర్లు
- కూకట్‌పల్లిలో మినహా మిగతా చోట్ల 4వేల లోపే
- అన్నిచోట్లా డిపాజిట్ గల్లంతు
- గెలుస్తారనుకున్నోళ్ల ఓటమి..అంచనా లేనోళ్ల గెలుపు
- కామారెడ్డిలో వెంకటరమణారెడ్డి గెలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎనిమిది స్థానాల్లో గెలుపొందింది. రాష్ట్రంలో 20కిపైగా సీట్లు వస్తాయనీ, తద్వారా కింగ్‌మేకర్ పాత్ర పోషించాలనే ఆశ ఆదిలోనే ఆవిరైంది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ఊహించిందేమీ జరగలేదు. బెంగాల్‌లో మమతాబెనర్జీపై సువేందు సర్కారును ప్రయోగించినట్టే ఇక్కడ సీఎం కేసీఆర్‌పై ఈటలను బీజేపీ ఎక్కుపెట్టింది. కానీ, అది బూమరాంగ్ అయింది. సీఎం కేసీఆర్ చేతిలో 45031 ఓట్ల భారీ తేడాతో ఈటల ఓటమి చవిచూశారు. తన సొంత నియోజకవర్గమైన హుజురాబాద్‌లో తగిన ప్రచారం చేసుకోకపోవడంతో ఆయన అక్కడా 16 వేల పైచిలుకు ఓట్లతో పరాజయం పాలయ్యారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థి కృష్ణయాదవ్ ఓడిపోయారు. ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్‌లో గట్టెక్కలేకపోయారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అధిష్టానం వద్ద పట్టుబట్టిమరీ తన అనుచరుడు పూసరాజుకు ముషీరాబాద్ సీటును ఇప్పించుకున్నాడు. కానీ, గెలిపించుకోలేకపోయాడు. అధిష్టానం విజయం సాధిస్తారని భావించిన నేతలంతా ఓడిపోయారు. ఊహించని నేతలు గెలిచారు. కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌ను, టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డిలను వెనక్కి తోచి బీజేపీ అభ్యర్థి కె.వెంకటరమణారెడ్డి సంచలన విజయం సాధించారు. బీజేపీ గెలిచిన ఎనిమిది స్థానాల్లో ఒక్క ఆదిలాబాద్ జిల్లాలోనే నాలుగున్నాయి. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టి రెండేండ్లుగా ఆ పార్టీ పనిచేసినప్పటికీ ఆ స్థానాల్లో ఒక్కటి కూడా గెలవలేదు. ఎస్సీ వర్గీకరణను చూపెట్టి మందకృష్ణ మాదిగతో విశ్వరూపసభ పెట్టించి దళితుల ఓట్లు పొందాలనే ఆశ నెరవేరలేదు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో కమలం పార్టీ ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయింది. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు తామే ప్రత్యామ్నాయం అని ప్రచారం చేసిన ఆ పార్టీని తెలంగాణ ప్రజలు నమ్మలేదు. బీసీని సీఎం చేస్తామన్న మాటల్ని విశ్వసించలేదు. మొత్తం 68 స్థానాల్లో ఆ పార్టీ డిపాజిట్లను కోల్పోయింది. అమిత్‌షా 11 నియోజకవర్గాల్లో ప్రచారం చేయగా ఎక్కడ కూడా గెలవలేదు. మోడీ ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో రెండు చోట్లనే (కామారెడ్డి, నిర్మల్)లో విజయం సాధించింది. యోగి ఆదిత్యనాథ్ 8 నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. అందులో సిర్పూర్, గోషామహల్ స్థానాల్లోనే గెలిచింది. నడ్డా ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో చాలా చోట్ల ఆ పార్టీకి డిపాజిట్ దక్కలేదు. కేంద్ర మంత్రులు, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఇతర రాష్ట్రాల నేతలు ప్రచారం చేసిన చోట ఆ పార్టీకి ఆశించిన ఓట్లు రాలలేదు. రాష్ట్రంలో మొత్తం 111 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 68 నియోజకవర్గాల్లో డిపాజిట్లను కోల్పోయింది. అయితే, బీజేపీ బలం గత ఎన్నికలతో పోలిస్తే పెరిగింది. 2018 ముందస్తు ఎన్నికల్లో 7.1 శాతం ఓట్లను పొందిన ఆ పార్టీ ప్రస్తుత ఎన్నికల్లో 13.90 శాతం ఓట్ల సాధించి మూడోస్థానంలో నిలిచింది. జనసేనతో పొత్తు పెట్టుకుని ఏపీ సెటిలర్ల ఓట్లు దక్కించుకోవాలనే ఎత్తుగడ పారలేదు. పైగా, జనసేనకు కేటాయించిన సీట్లలో ఎక్కడ కూడా డిపాజిట్ దక్కలేదు. ఒక్క కూకట్‌పల్లి నియోజకవర్గంలోనే ఆ పార్టీ అభ్యర్థి అత్యధికంగా 39711 ఓట్లు సాధించారు. మిగతా ఏడు నియోజకవర్గాల్లో 4080 ఓట్లను మించలేదు.

నోటాకు 1,71,885 ఓట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నన్ ఆఫ్ ది ఎబో (నోటా) కు 1,71,885 ఓట్లు పోలయ్యాయి. పోటీ చేసిన అభ్యర్థుల్లో తమకు ఎవరు నచ్చని సందర్భంలో నోటాకు ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజక వర్గాల్లో అత్యధికంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 4,079 ఓట్లు నోటాకు పోల్ కాగా, అత్యల్పంగా ఆలేరు నియోజకవర్గంలో 73 ఓట్లు మాత్రమే పోల్ అయినట్టు ఎన్నికల సంఘం తెలిపింది. 500 ఓట్ల లోపు అదిలాబాద్, హుస్నాబాద్‌లలో నోటాకు ఓట్లు పోల్ కాగా శేరిలింగంపల్లి, వర్ధన్నపేట, మేడ్చల్ నోయోజకవర్గాల్లో మూడు వేలకు పైగా ఓట్లు పోలయ్యాయి. రెండు వేలకు పైగా ఉప్పల్, సిర్పూర్, పటాన్‌చెరు, పాలకుర్తి, నిజామాబాద్ రూరల్, అచ్చంపేట, ఆలంపూర్, బెల్లంపల్లి, బోథ్, ధర్మపురి, దుబ్బాక, ఖానాపూర్, కొండంగల్, కూకట్ పల్లి, ఎల్బీనగర్, మహేశ్వరం, మల్కాజిగిరి,మొత్తం 17 స్థానాల్లో నోటాకు రెండు వేలకు పైగా ఓట్లు పోలయ్యాయి.

సాగర్ వద్ద హైడ్రామాకు తెర

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ డ్యామ్‌పై నాలుగు రోజుల హైడ్రామాకు తెరపడింది. డ్యాంను సీఆర్పీఎఫ్ బలగాలు ఆధీనంలోకి తీసుకున్నాయి. డ్యాంపై ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా వేసిన కంచెను, భారీకేడ్లను ఆదివారం ఉదయం తొలగించారు. ప్రాజెక్ట్ పర్యవేక్షణ బాధ్యతలను కృష్ణా బోర్డు, కేంద్ర బలగాలకు అప్పగించడం, దానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు అంగీకరించిన నేపథ్యంలో డ్యామ్‌ను స్వాధీనం చేసుకున్నాయి. కుడి కాలువకు నీటి విడుదల కూడా బంద్ చేశారు.

వారసులు.. కుటుంబ సభ్యులు..

ఎన్నికల్లో గెలుపోటములు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు వెలువడ్డాయి. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనున్నది. అయితే ఈ ఎన్నికల్లో కొన్ని చోట్ల ఒకే కుటుంబం నుంచి (అన్నా, తమ్ముళ్లు, మామా అల్లుళ్లు ,, భార్యా భర్తలు)పలువురు బరిలో నిలవగా కొందరు ఓటమి, మరికొందరిని గెలుపు వరించింది.

కోమటిరెడ్డి బ్రదర్స్..

అసెంబ్లీ ఎన్నికల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ ఘన విజయం సాధించారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ తరపున వీరు పోటీ చేశారు.మునుగోడులో రాజగోపాల్ రెడ్డి 21వేల మెజార్టీతో గెలుపొందగా, ఆయన అన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండలో 54వేలకు పైగా మెజార్టీతో భారీ విజయాన్ని అందుకున్నారు.

గడ్డం సోదరులు..

గడ్డం వినోద్, గడ్డం వివేక్ విజయం సాధించారు. వినోద్ బెల్లంపల్లి నియోజక వర్గం నుంచి ఆయన సోదరుడు వివేక్ చెన్నూరు అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ తరపున బరిలో దిగారు. ఇద్దరూ విజయం సాధించటం గమనార్హం.

భార్యాభర్తలు..

ఎన్నికల్లో భార్యభర్తలు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పద్మావతి రెడ్డి భారీ విజయాన్ని అందుకున్నారు. హుజూర్‌నగర్‌నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ నుంచి పోటీలో నిలిచిన ఆయన భార్య పద్మావతిరెడ్డి ఘన విజయం సాధించారు.

మామా అల్లుళ్లు..

మేడ్చల్ నియోజక వర్గం నుంచి మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరిలో ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి బీఆర్ఎస్ తరపున పోటీ చేసి గెలుపొందారు.

కేసీఆర్..కేటీఆర్..

తండ్రికొడుకులు సీఎం కేసీఆర్, కేటీఆర్ పోటీలో ఈ సారి కూడా ఉన్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేయగా కామారెడ్డిలో ఓటమి చవిచూశారు. గజ్వేల్‌లో గెలుపొందారు. కుమారుడు కేటీఆర్ సిరిసిల్లలో బరిలో దిగారు. భారీ మెజారిటీతో గెలుపొందారు.

మైనంపల్లి హనుమంతరావు, ఆయన కుమారుడు మైనంపల్లి రోహిత్ కాంగ్రెస్ తరపున బరిలోకి దిగారు.

మెదక్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన రోహిత్ గెలుపొందగా, మల్కాజిగిరి అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేసిన మైనంపల్లి హనుమంతరావు ఓటమి పాలయ్యారు.

ఓడిన బంధువులు..

వరంగల్ తూర్పు అసెంబ్లీ స్థానం నుంచి ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్ బీజేపీ తరపున పోటీలో నిలిచారు. ఆయన సోదరుడు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున బరిలో నిలిచారు. ఇద్దరూ ఓటమి పాలయ్యారు.

అత్త..అల్లుడు..

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి బీఆర్ఎస్ తరపున బాల్కొండ అసెంబ్లీ స్థానం నుంచి బరిలో ఉండగా..ఆయన మేనత్త అన్నపూర్ణమ్మ బీజేపీ తరపున బరిలో నిలిచారు. చివరకు వేముల ప్రశాంత్‌రెడ్డి విజయం సాధించారు.